www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews | akshithatelugudaily

శనివారం 31, మే 2025 | సంపుటి : 15 సంచిక : 212 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్







# వాగ్దానం నెరవేర్చా...

వివరాలు 2లో..



- ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని చెప్పా
- వాగ్దానాన్ని నెరవేర్చక మళ్లీ ఇక్కడకు వచ్చా
- ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కు గుణపాఠం
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ



పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నేరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని, వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటు-ందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు.



వివరాలు 2లో..

## ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

- కొలంబియా తీరుపై శశిథరూర్ అసహనం
- పాక్ ప్రయోజిత ఉగ్రవాదాన్ని ఎండగట్టిన థరూర్ బృందం



వివరాలు 2లో..

## కవిత పంచాయితీలో బిజెపిని ఎందుకు లాగుతారు

బిఆర్ఎస్‌ను విలీనం చేసుకునే ఖర్మ మాకు పట్టలేదు

పదేళ్ల దోపిడీ చేసి... ఉద్యమకారులను అన్యాయం చేశారు

దమ్ముంటే కవిత మీడియా ముందు నిజాలు వెళ్లగక్కాలి

ఎంపి రఘునందన్ రావు



2లో

## కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు

## ఆపరేషన్ కగార్ దుర్మార్గం

### నంబల డెడ్ బాడీని ఇవ్వకపోవడం దారుణం

### బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డ కవిత



**మంచిర్యాల, అక్షిత ప్రతినిధి :**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. వారితో చర్చలు జరపకుండా మట్టుబెట్టే కార్యక్రమం చేపట్టిందని మండిపడ్డారు. శుక్రవారం మంచిర్యాలలో పర్యటించిన ఆమె మీడియాతో మాట్లాడారు. మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందితే కనీసం మానవత్వాన్ని చూపించకుండా, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా బీజేపీ సంస్కారాన్ని కోల్పోయిందని విమర్శించారు. కగార్‌ను ఆపాలని పదేపదే కోరినా స్పందించకుండా మారణకాండను కొనసాగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇటీవల నిర్వహించిన సరస్వతి పుష్కరాల్లో స్థానిక ఎంపీ గడ్డం వంశీని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. గతంలో యాదగిరిగుట్టలో కూడా రేవంత్ రెడ్డి కుటుంబాన్ని ఆసనాలలో కూర్చుండబెట్టి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమా ర్కను కింది ఆసనాలలో కూర్చోబెట్టి అవమానించారని దుయ్యబట్టారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు మునీర్ కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు.

## నేవీ రంగంలోకి దిగివుంటే

# పాక్ ముక్కలయ్యేది

- నేవీ మౌనంగా ఉంటూనే శత్రువుకు దడ పుట్టించింది
- ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నుంచి పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ వార్నింగ్

వివరాలు 2లో..





## రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

కమిషన్ ముందు చర్చించే అంశాలపై కేసీఆర్ చర్చలు

హరీశ్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కేసీఆర్

4

## సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా

- ఆపరేషన్ సింధూర్‌పై విమర్శలా
- పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా
- పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం
- కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు
- మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి

భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు.



4

# ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

### కొలంబియా తీరుపై శశిథరూర్ అసహనం

### పాక్ ప్రయోజిత ఉగ్రవాదాన్ని ఎండగట్టిన థరూర్ బృందం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయినవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని భారత ప్రతినిధి శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాకు వెళ్లింది. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద దాడుల బాధితులపై సానుభూతి వ్యక్తపరచకుండా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడం మమ్మల్ని నిరాశ పరిచింది. మా ఆత్మరక్షణ హక్కును మాత్రమే మేము వినియోగిం చుకున్నాం. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులను గురించి కొలంబియా అధికారులతో వివరంగా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశం కూడా అనేక ఉగ్రదాడులను చూసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించింది. పాకిస్థాన్ తన సైనిక పరికరాలను వారి రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి కోసం వినియోగిస్తోంది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే మా విధానాలు ఉంటాయఅని థరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడి వెనక పాక్ ప్రాయోజిత ఉగ్రవాదం ఉందనడానికి భారత్ వద్ద కచ్చితమైన ఆధారాలున్నాయని థరూర్ వెల్లడించారు. ఈసందర్భంగా పాక్‌లోని మొత్తం రక్షణ పరికరాల్లో 81శాతం చైనా నుంచి అందుతున్నవేనని తెలిపారు. పాక్ తన సైనిక పరికరాలను రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి చేసేందుకు వినియోగిస్తోందని మండిపడ్డారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే భారత్ విధానాలు ఉంటాయని ఈ సందర్భంగా శశిథరూర్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాము అంతర్జాతీయ వేదికలపై కూడా ప్రస్తావించనున్నట్లు- థరూర్ వెల్లడించారు. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ మొత్తం ఏడు అఖిలపక్ష దౌత్య బృందాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత పార్లమెంట్ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా థరూర్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొలంబియా ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

# నేవీ రంగంలోకి దిగివుంటే పాక్ ముక్కలయ్యేది

### నేవీ మౌనంగా ఉంటూనే శతృవుకు దడ పుట్టించింది

### ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నుంచి పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ వార్నింగ్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పాకిస్థాన్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌తో యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కనుక రంగలోకి దిగి ఉంటే.. పాకిస్థాన్ నాలుగు ముక్కలై ఉండేదని అన్నారు. యుద్ధం సమయంలో భారత నేవీ మౌనంగా ఉంటూనే.. శత్రువుల గుండెల్లో దడ పుట్టించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా నేవీ పాత్రను ఆయన కొనియాడారు. రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌పై నిలబడి పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ' 1971లో భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు భారత నేవీ కూడా యుద్ధంలో పాల్గొంది. భారత నేవీ దెబ్బకు పాక్ రెండుగా చీలిపోయింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత నేవీ రంగంలోకి దిగి ఉంటే.. ఈసారి పాక్ నాలుగు ముక్కలు




అయ్యేది. ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ మౌనంగా తన పని చేసుకుపోయింది. ప్రతీ భారతీయుడ్ని ఆశ్చర్యపరిచింది. మౌనంగా ఉంటూనే .. పాక్ ఆర్మీని ఓడించటంలో విజయవంతం అయింది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ పాక్ టెర్రర్ బేస్‌లను ధ్వంసం చేసింది. అప్పుడు భారత నేవీ బలగాలు ఎంతో దూకుడుగా అరేబియా మహా సముద్రంలో మోహరించాయి. పాక్ నేవీ.. నీటి సరిహద్దులు దాటి ఇటు-వైపు రావడానికి ధైర్యం చేయలేకపోయింది. పాకిస్థాన్ చాలా అదృష్టం చేసుకుంది. ఒకవేళ ఆపరేషన్ సిందూర్ సమయంలో నేవీ రంగంలోకి దిగి ఉంటే పాక్ పరిస్థితి దారుణంగా ఉండేది. ఇప్పటి వరకూ జరిగిందంతా వామ్ అప్ మాత్రమే. ఈసారి పాకిస్థాన్ యుద్ధానికి దిగితే.. నేవీ కూడా రంగంలోకి దిగుతుంది. అప్పుడు పాక్ పరిస్థితి ఏమవుతుందో ఆ దేవుడికే తెలియాలని అన్నారు.



# వాగ్ధానం నెరవేర్చా...

### ఉగ్రచర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని చెప్పా వాగ్దానాన్ని నెరవేర్చాక మళ్లీ ఇక్కడకు వచ్చా ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కు గుణపాఠం

### బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ





**పట్నా, అక్షిత ప్రతినిధి :**

పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తామని బిహార్ పర్యటన సందర్భంగా గతంలో తానిచ్చిన హామీ నేరవేర్చానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రతిదాడి చేసి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. భారత్ మహిళల సిందూరం శక్తి ఎలా ఉంటుందో పాకిస్థాన్ చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ తమకు రక్షణగా ఉందని ఉగ్రవాదులు భావిస్తున్నారని, వారికి సైతం భారత్ దెబ్బ ఎలా ఉంటు-ందో రుచి చూపించామని ఎద్దేవా చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బిహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆయన కరకట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. శ్రీరాముడు ఒక్కసారి మాట ఇచ్చారంటే.. దానికి కట్టుబడి ఉంటారన్నారు. అదే



విధానాన్ని తామూ అనుసరిస్తున్నట్లు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన రెండో రోజు అంటే మే 24వ తేదీన బిహార్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తామంటూ బిహార్‌లోని మధుబన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రకటించారు. నాడు ఇచ్చిన మాటకు కట్టు-బడి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ వాగ్దానం చేసిన 35 రోజులకు మళ్లీ తాను బిహార్‌కు వచ్చానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. అంతేకాదు.. పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇది నయా భారత్ శక్తి అంటూ ఆయన అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు భారత్ శక్తి బాగా అర్థమైందన్నారు. అయితే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరుపుతున్న పోరు ఆగలేదని స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా దాడి జరిగితే మాత్రం పాము తలను నాశనం చేస్తామని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ పరోక్షంగా హెచ్చరించారు. మరికొన్ని నెలల్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఎన్డీయే కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఇవే ఎన్నికల్లో జేడీయూ 45 స్థానాలకు కైవసం చేసుకుంది. మిత్ర ధర్మంలో భాగంగా సీఎం పదవి నితీశ్ కుమార్ చేపట్టారు. అదీకాక.. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలను ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలుచుకున్న విషయం విదితమే.

# కవిత పంచాయితీలో బిజెపిని ఎందుకు లాగుతారు

### బిఆర్ఎస్‌ను విలీనం చేసుకునే ఖర్మ మాకు పట్టలేదు

### పదేళ్ల దోపిడీ చేసి...ఉద్యమకారులను అన్యాయం చేశారు

### కాంగ్రెస్, టిడిపిలతో పొత్తు పెట్టుకున్న చరిత్ర వారిది

### దమ్ముంటే కవిత మీడియా ముందు నిజాలు వెళ్లగక్కాలి

### పాక్‌తో యుద్ధంపై రేవంత్ వ్యాఖ్యలు దుర్మార్గం

### మీడియా సమావేశంలో బిజెపి ఎంపి రఘునందన్ రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కవిత తన పంచాయితీ విషయాన్ని తండ్రి, అన్న కెటిఆర్÷-లతో తేల్చుకోవాలని, మధ్యలో బిజెపిని ఎందుకు లాగుతోందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బిఆర్ఎస్ వస్తామన్నా కలుపుకోవడానికి సిద్ధంగా బిజెపి లేదని స్పష్టం చేశారు. ఈముందని మిమ్ములను చేర్చుకుంటామని అన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు కూడా అందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అలాగే భాజపా ఎదుగుదలను ఆపాలని కుట్రలు పన్నుతున్నారని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. చిట్‌చాట్‌లు ఎందుకు?.. ధైర్యముంటే ప్రెస్‌మీట్‌లు పెట్టండి. తప్పుడు వార్తలు రాయిస్తున్నారని చెప్పడం ఎందుకు? భారాసతో మా పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ మాట్లాడలేదు. లేనిపోని పంచాయితీలు ఎందుకు?.. కుండబద్ధలు కొట్టినట్లు- చెప్పండి. చిట్‌చాట్‌ల పేరుతో మా పార్టీని వివాదంలోకి లాగొద్దని కవితకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి.. మమ్మల్ని లాగొద్దు. తెరాస గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2004లో కాంగ్రెస్‌తో తెరాస పొత్తు పెట్టుకుంది. 2009లో మహా కూటమి పేరుతో పలు పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2014లో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్నది ఎవరు? భారాసతో భాజపా ఎప్పుడైనా పొత్తు పెట్టుకుందా? రాష్ట్రంలో భాజపా బలం పుంజుకుంటోంది.. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోంది. పార్లమెంటు ఎన్నికల్లో భారాస ఒక్క సీటూ గెలవలేదు. ఆ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని ప్రజలు భావిస్తున్నారు. భాజపా, భారాస ఒక్కటనే తప్పడు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత చెల్లని రూపాయి అయ్యారు. పదేళ్ల పాలనలో అమరుడు శ్రీకాంత్‌చారి కుటుంబానికి ఏమీ దక్కలేదు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన 1200 మంది అమరులను పట్టించుకోలేదు. కేసీఆర్ కుటుంబం పదేళ్లు దోచుకుంది. హరీశ్‌రావు భాజపా కోవర్టు అయితే మంత్రివర్గం నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని అంటూ ప్రశ్నలు సంధించారు. భారాస బలహీనపడాలి అనుకునేవాళ్లే కవిత వెనక ఉన్నారు. ఆమె కొత్త పార్టీ పెడుతోందని నాకు సమాచారముంది. భారాసకు అభ్యర్థులు లేక ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కోవర్టు పని చేసే వాళ్లు భాజపాలో ఉండరని రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు.

# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

### ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ

### కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం

### కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ

### ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ర్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. భారత్-పాక్ అంశపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు..

# మహిళా సాధికారత కోసం స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ కృషి

**మహిళల రక్షణకు చట్టాలను కఠినంగా అమలు చేయాలి....**

**మహిళలు అని రంగాల్లో రాణించాలి.... స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ మాతంగి శైలజ**

**స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా మహిళా ప్రముఖులకు సన్మానం**





కోదాడ అక్షిత ప్రతినిధి

మహిళా సాధికారతే స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ కోదాడ లక్ష్యమని ఆర్గనైజేషన్ చైర్మన్ మాతంగి శైలజ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో మహిళా చైతన్యం సాధికారత కోసం కృషి చేస్తున్న మహిళలను సన్మానించి మాట్లాడారు. మహిళల రక్షణకు చట్టాలను కఠినంగా అమలు చేయాలన్నారు. విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని మహిళలు విద్యావంతులై ఆర్థిక స్వాలంబన సాధించి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా కోదాడ పట్టణ సీఐ రజిత రెడ్డిని మున్సిపల్ కమిషనర్ రమాదేవి ప్రగతి మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన రిటైర్డ్ ఎంప్లాయ్ యాతాకుల సుందర బాయమ్మలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలోస్నేహిత ఉమెన్ ఆర్గనైజేషన్ చైర్మన్ మాతంగి శైలజ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు పండు పద్మ ఆర్గనైజేషన్




ఇన్చార్జి నోసిన లావణ్య మునగాల మండల అధ్యక్షురాలు శైలజ తదితరులు పాల్గొన్నారు

# దామరచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎస్సీ మాదిగలకు కేటాయించాలి

**ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీలకే కేటాయించాలి**




దామరచర్ల, అక్షిత న్యూస్ :

దామరచర్ల మండలం ఏర్పాటు నుండి నేటి వరకు దామరచర్లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని ఎస్సీ మాదిగలకు కేటాయించలేదని జనరల్ స్థానంలో రెడ్డిలు, ఆ తర్వాత బీసీలు, ఎస్టీలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని చేపట్టారని, కానీ నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఎస్సీ మాదిగలకు కేటాయించలేదని, రాబోయే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని ఎస్సీ మాదిగలకు తప్పక కేటాయించాలని మాదిగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో మాదిగ సంఘాల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి దామరచర్ల మండలంలో ఇంతవరకు ఎస్సీ మాదిగలు మండల అధ్యక్ష పదవిని చేసినట్టు దాఖల లేదని దామరచర్ల మండలం ఏర్పాటు నుండి అనేకమంది మాదిగలు పార్టీ నమ్ముకొని పార్టీ జెండా మోసారన్నారు. కానీ నాటి నుండి జనరల్ స్థానంలో 15 సంవత్సరాలు రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పదవి చేశారు. అలాగే ఎస్టీలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి చేశారు. అలాగే బీసీలు రెండుసార్లుగా మండల అధ్యక్షులు పదవిని చేస్తూ వస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ కమిటీలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో ఎస్సీ మాదిగలకు కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవిని కచ్చితంగా కేటాయించలని డిమాండ్ చేశారు. లేదంటే దామరచర్ల మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్సీ మాదిగలను సమీకరించి ముకుమ్మడిగా రాజీనామా చేయడానికి కూడా సిద్ధం చేయక తప్పదని హెచ్చరించారు. ప్రస్తుతం జనరల్ స్థానంలో ఎమ్మెల్యే ఉన్నారు. ఎస్టీలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎస్టీల క్యాటగిరిలో ఎమ్మెల్సీ ఉన్నారు. కావున ఏ పరంగా చూసినా దామరచర్ల మండల అధ్యక్షుడు పదవి ఎస్సీ మాదిగలకు హక్కు ఉన్న నేపథ్యంలో ఖచ్చితంగా ఎస్సీ మాదిగలకు కేటాయించాలని మాదిగ సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల నాయకులు కొమ్ము దాసు, ఆకారపు గోపాల్, సందాల సదానందం, అల్లంపల్లి నాగేశ్వరావు, అలంపల్లి నగేష్ ఆలంపల్లి వసంత కుమార్ మహంకాళి రాజేష్, సందాల శ%శీ%బయ్య, కోట ఈశ్వర్ పరంగి సైదులు, పోలేపల్లి ఉదయ్ కుమార్, వట్టేపు ప్రేమ్ కుమార్, కొత్తపల్లి శ్రీను, పోకల రవికుమార్, కొమ్ము రాజేష్ గద్దల కాశయ్య, కొత్తపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ డీసీపీగా భాధ్యతలు చేపట్టిన రాయల ప్రభాకర్ రావు



వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ విభాగం అదనపు డీసీపీ గా రాయల ప్రభాకర్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అంద జేశారు. ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ పనిచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వు ల మేరకు బదిలీ పై వచ్చిన ప్రభాకర్ రావు గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏసీపీ గా పనిచేయడం తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లో వివిధ హెూదాల్లో సమర్ధవంతంగా పనిచేశారు.

# వైట్ హౌస్ సదస్సుకు వరంగల్ వాసి జన్ను చిరంజీవి భరత్ కు ఆహ్వానం

వరంగల్, అక్షిత బ్యూరో:

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అధికారిక నివాసం వైట్ హౌస్ లో ఏషియన్ అమెరికన్ పసిఫిక్ ఐస్లాండ్ హెరిటేజ్ సదస్సులో వివిధ దేశాల 50 మంది ప్రతినిధులను ఆహ్వానించారు. నగరంలోని వరంగల్ ఒయాసిస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జె ఎస్ పరంజ్యోతి కుమారుడు యూనివర్సిటీ సౌత్ ఫ్లోరిడా అసిస్టెంట్ ప్రొఫెసర్ జన్ను చిరంజీవి భరత్ కు ఆహ్వానం అందింది అమెరికా ఉపాధ్యక్షుడి భార్య ఉషా బాలా చిలుకూరి వ్యాన్స్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరైనారు ఈ మేరకు జన్ను చిరంజీవి భరత్ గురువారం ఆహ్వాన వేడుకకు హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో జన్ను చిరంజీవి భరత్ మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపద గూర్చి పలు అంశాలను ప్రతినిధులకు వివరించారు వైట్ హౌస్ లో జరిగే అధికారిక ఆహ్వానం విదేశీ నేతలకు గౌరవంగా ఒక ప్రత్యేక కార్యక్రమం అని జన్ను చిరంజీవి భరత్ తెలిపారు వైట్ హౌస్ ఆహ్వానం అనేది అమెరికన్ రాజకీయ సామాజిక జీవితంలో ఒక ముఖ్యమైన అంశమని ఇది విదేశీ నేతలతో సంబంధాలను బలోపేతం చేయడానికి దేశంలోని వివిధ ప్రజలకు ఒక వారధిగా పనిచేస్తుందని దానికి తనను ఆహ్వానించడం చాలా సంతోషదాయకమని జన్ను చిరంజీవి భరత్ తెలిపారు ఈ ఆహ్వానం పట్ల నగరంలోని ప్రముఖులు పలు దేశాల మిత్రులు భరత్ కు అభినందనలు తెలిపారు.



# ప్రజల్లో ధైర్యాన్ని కలిగించాటానికే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్, అక్షిత బ్యూరో:

ప్రజలకు ధైర్యాన్ని కలిగించాటానికే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. శుక్రవారం హన్మకొండ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని జెండా ఊపి ఈ కవాతు ప్రారంభించారు. హన్మకొండ బస్టాండ్, బ్రాహ్మణ వాడ, అలంకార్ జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా అశోక జంక్షన్ వరకు ఈ కవాతు కొనసాగినది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరరేట్ పరిధిలో ఏడు రోజుల పాటు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కవాతు నిర్వహించడం జరుగుతుందని. ఈ కవాతు ముఖ్య ఉద్దేశం ఎలాంటి అల్లర్లు, మత ఘర్షణ లు తలెత్తిన తక్షణమే స్పందించి స్థానిక పోలీసులకు సహకారం అందిస్తూ ప్రజలకు ప్రజలకు శాంతి భద్రతలపై భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ కవాతు నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం సెంట్రల్ జోన్ డీసీపీ





షేక్ సలీమా, ఆర్. ఏ. ఎఫ్ డిప్యూటీ కామాండెంట్ సరస్వతి, హన్మకొండ ఏసీపీ నర్సింరావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్స్ స్పెక్టర్లు సతీష్,రవికుమార్, సత్యనారాయణ రెడ్డి తో పాటు ట్రాఫిక్, ఇతర పోలీస్ పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా కేంద్రం పాత మిర్చి యార్డులో ప్రెస్ క్లబ్ భవనం నిర్మించాలి

**టీఎస్ జెఏ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల పాత మిర్చి యార్డులో ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించాలని కోరుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్,టీఎస్ జే ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి శుక్రవారం వినతి పత్రం అందించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిప్రసంగించిన అనంతరం యాదగిరి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక వినతిని తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ మీడియాకు నిలువ నీడ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు పక్కా భవనం లేక చెట్ల కింద ప్రైవేటు భవనాల కింద టీ స్టాల్ వద్ద హెూటల్లో గడపాల్సినదుస్థితిఏర్పడిందన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా అన్ని సౌకర్యాలతో కూడిన పక్క భవనాన్ని 500 గజాల స్థలాన్ని కేటాయించి నిర్మించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో పక్క బిల్డింగులుఏర్పాటుచేయాలని,ఇంకా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలోనిరాహారదీక్షచేపడుతానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైన సంగతి రాజకీయ నాయకులు ప్రభుత్వాలు ప్రజా ప్రతినిధులు అధికారులు మర్చిపోవద్దన్నారు. అదేవిధంగా సూర్యాపేటలో ఉన్న అన్ని యూనియన్ల జర్నలిస్టులు అంతరంగిక సమస్యలన్నీ పక్కన పెట్టి జర్నలిస్టు భవనాన్ని ఏర్పాటు చేసుకునేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.




# అక్రమ రిసార్ట్ నిర్మాణాల ఫిర్యాదు పై డిఎల్పిఓ తనిఖీలు




ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం ఆరుట్ల గ్రామపంచాయతీ పరిధిలోని తెలంగాణ అరకు రిసార్ట్ నిర్మాణ అనుమతుల విషయంలో ఆరుట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి పై వచ్చిన ఫిర్యాదు మేరకు డిఎల్పిఓ సాధన శుక్రవారం రోజు రిసార్టును సందర్శించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ సాధన మాట్లాడుతూ తెలంగాణ అరకు రిసార్ట్ నిర్మాణ అనుమతుల విషయంలో విచారణ చేపట్టి జిల్లా పంచాయతీ అధికారికి తెలుపుతామన్నారు అదేవిధంగా పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

# స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులు ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్, అక్షిత బ్యూరో:

బల్దియా పరిధి 19 వ డివిజన్ లోని వివేకానంద కాలనిలో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.50 లక్షల వ్యయం తో నిర్మించనున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ, ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కార్పొరేటర్లు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఇంటి పన్నుల బాదుడు

**సంపాదకీయం...**

**రాష్ట్రంలో కూటమి పాలనకు సంవత్సరం పూర్తయి తొలి వార్షికోత్సవానికి సిద్ధమవుతోంది. 123 నగరాలు, పట్టణాల్లోని కోటి 50 లక్షల మంది ప్రజలకు రూ.784 కోట్ల ఇంటి పన్నుల పెంపుతో వార్షికోత్సవ 'కానుక'ను పాలకులు అందిస్తున్నారు. ఈ ఏప్రిల్ నుండి గుట్టుచప్పుడు కాకుండా 15 శాతం (రూ.320 కోట్లు) ఇంటి పన్ను (ఆస్తి పన్ను) పెంచేశారు. మళ్లీ మొత్తం 40 లక్షల ఇళ్లు, కట్టడాలకు కొలతలు వేసి మరో 20 శాతం (రూ.464 కోట్లు) పన్నులు పెంచడానికి ఆగమేఘాలపై సర్వే చేస్తున్నారు. మొత్తం కలిపి 35 శాతం (రూ.784 కోట్లు) భారం పట్టణ ప్రజల నెత్తిన పడుతుంది. ఈ పన్ను భారం రూ.1500 కోట్ల వరకు పెరిగే ప్రమాదం ఉంది. విశాఖలో రూ.112 కోట్లు, విజయవాడలో రూ.40 కోట్లు, తిరుపతిలో రూ.18 కోట్లు ఇలా 123 పట్టణాల వారీగా పన్నుల పెంపుకు ముందస్తుగానే లక్ష్యాలు నిర్ణయించి ఆదేశాలు పంపారు.**



## కేంద్రం షరతులు.. రాష్ట్ర ప్రభుత్వ లొంగుబాటు

గతంలో పట్టణాలలో అద్దె విలువను బట్టి ఇంటి పన్ను వేసేవారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే పెంచేవారు. కేంద్రంలోని బిజెపి, మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో ఆత్మ నిర్భర్ భారత్ పేరుతో రాష్ట్రాలకు రుణ పరిమితిని పెంచడానికి షరతులు విధించింది. పట్టణ సంస్కరణల ముసుగులో అద్దె విలువ కాకుండా ఆస్తి విలువ (భూమి, కట్టడం మొత్తం విలువ) ఆధారంగా ఆస్తి పన్ను (ఇంటి పన్ను) విధించాలని ఆదేశాలు ఇచ్చారు. నాటి వైసిపి ప్రభుత్వం అప్పుల కోసం లొంగిపోయి ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని అంగీకరించింది. 2020లో తొలుత ఆర్డినెన్స్, ఆ తర్వాత చట్టం, ఆపై జీవోలు (నెంబర్ 198) విడుదల చేసింది. భారీగా పన్నులు పెరగనున్నందున జనం, సంఘాలు, సిపిఎం ఆందోళనలు చేశాయి. ప్రజల కళ్ళు కప్పటానికి వైసిపి సర్కార్ ప్రతి సంవత్సరం 15 శాతం మించి పన్ను పెంచబోమని నమ్మబలికింది. కొన్ని ఆదేశాలు ఇచ్చారు. ఆస్తి విలువ ఆధారిత విధానాన్ని మాత్రం రద్దు చేయడానికి మొండిగా నిరాకరించింది. ఈ విధానం ప్రకారం ఆస్తి విలువపై నివాస గృహాలకు ప్రతి సంవత్సరం 0.1 నుండి 0.5 శాతం వరకు, నివాసం కాని ఇతర నిర్మాణాలపై (వ్యాపార, ఇతర సంస్థలు) 0.2 నుండి 2 శాతం వరకు, ఖాళీ స్థలాలపై 0.25 నుండి 0.5 శాతం వరకు పన్ను విధిస్తారు. ప్రభుత్వాలు ఆదాయం కోసం ప్రతి సంవత్సరం అధికారయుతంగా భూములు, కట్టడాల విలువను ఇష్టం వచ్చినట్లు పెంచుతాయి. ఈ విధానంతో ప్రతి సంవత్సరం శాశ్వతంగా పన్నులు పెరుగుతూనే ఉంటాయి. గతంలో అద్దె విలువ ఆధారంగా వేసే పన్నులకు, ఆస్తి విలువ ఆధారంగా వేసే పన్నులకు భారీ తేడా ఉంటున్నది. 2021 నుండి 5 సంవత్సరాలలో ఇంటి పన్ను రాష్ట్రంలో సంవత్సరానికి రూ.1188 కోట్ల నుండి రూ. 2137 కోట్లకు పెరిగిపోయింది. దాదాపు ప్రతి సంవత్సరం రూ.948 కోట్ల అధికంగా పన్ను భారం పడుతున్నది.

## మాట తప్పిన కూటమి

ఎన్నికల సమయంలో తెలుగుదేశం, కూటమి పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, ఇంటి పన్ను భారాలు వేయబోమని హామీ ఇచ్చాయి. మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 15 శాతం ఇంటి పన్ను పెరిగింది. మళ్లీ 2025 ఏప్రిల్ నుండి ప్రజల కళ్ళు కప్పి 15 శాతం పెంచేశారు. ఇంతటితో ఆగకుండా ఇప్పుడు మళ్లీ సర్వే ప్రారంభించి, 20 శాతం తగ్గకుండా పన్నులు పెంచాలని ఈ నెల 14వ తేదీన రాతపూర్వకంగా మున్సిపల్ శాఖ ఆదేశాలు ఇచ్చింది. పన్నులు లేని ఇళ్లకు పన్ను వేస్తామని, పన్నులలో తేడాలు సరిచేస్తామని ప్రభుత్వం నమ్మబలుకుతున్నది. పన్ను లేని ఇళ్లకు పన్ను వేయటానికి అన్ని ఇళ్లకూ ఎందుకు సర్వే చేయాలి? కొలతలు వెయ్యాలి? సర్వే చేయకుండానే ఏ మున్సిపాలిటీలో, ఎంత పన్ను పెంచాలో ముందుగానే కోటాలు ఎందుకు ఇచ్చారు? దీనినిబట్టి ఏదో ఒక వంకతో పన్నులు పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సర్వే చేస్తున్నదని అర్థమవుతున్నది. అధికారులు ప్రతి ఇంటికి వస్తున్నారు. సర్వే చేస్తున్నారు. కొలతలు వేస్తున్నారు. ఇంటిలో అదనపు గది కట్టినా, బాత్రూమ్ కట్టుకున్నా, అదనపు అంతస్తు నిర్మించుకున్నా, వరండా రేకుల షెడ్డు వేసుకున్నా, చిరు వ్యాపారం పెట్టుకున్నా%ా%ఒక్క గజం కట్టడం పెరిగినా దీనిని అదనపు కట్టడంగా, వినియోగ మార్పిడిగా గుర్తించి మొత్తం పన్ను మార్చేస్తారు. కొత్త పన్నుగా పరిగణిస్తారు. గతంలో ఉన్న పన్నుపై 15 శాతం మించి పన్ను పెంచకూడదనే నిబంధనను పక్కన పెట్టేస్తారు. మొత్తం ఆస్తి విలువ ఆధారంగా మొత్తం విస్తీర్ణానికి పన్ను వేస్తారు. దీనివలన పాత పన్నులతో సంబంధం లేకుండా అడ్డగోలుగా పెరిగే ప్రమాదం ఉంది. పాత ఇళ్లకు ప్లాన్లు లేవు. చిన్న ఇళ్లకు ప్లాన్లు ఉండవు. ప్లాన్ తీసుకుని ఇల్లు నిర్మించుకున్నా, చిన్న మార్పులు ఉంటాయి. అదనపు గదులు కట్టుకుంటారు. అధికారుల సర్వేలో ప్లాన్ లేనివి, ప్లాన్‌లో లేకుండా అదనంగా కట్టినవి గుర్తించి, వాటిని అక్రమ కట్టడాలుగా ముద్ర వేస్తారు. పది శాతం లోపు ప్లాన్‌కి మించి నిర్మాణాలు ఉంటే 25 శాతం వరకు, 10 శాతం మించిన అదనపు కట్టడం ఉంటే 50 శాతం వరకు, మొత్తం అంతస్తుకు ప్లాను లేకపోతే 100 శాతం వరకు పెనాల్టీ విధించడానికి సిద్ధమవుతున్నారు. ఇది ఒక్క సంవత్సరం కాదు. ప్రతి సంవత్సరం ఇంటి పన్నుతో పాటు కలిపి దీనిని అదనంగా వసూలు చేస్తారు. మరోవైపు పలు చోట్ల దశాబ్దాల నుండి పేదలు ప్రభుత్వ స్థలాలలో ఇళ్ళు వేసుకుని జీవిస్తున్నారు. వారికి పట్టాలు ఉండవు. ప్లాన్లు ఇవ్వరు. ఇప్పుడు మొత్తం ఆ ఇళ్ళు అన్నింటిని అక్రమ కట్టడాలుగా పరిగణిస్తారు. వారందరికీ ఇంటి పన్నుతో పాటు 100 శాతం ప్రతి సంవత్సరం పెనాల్టీ వసూలు చేస్తారు. అప్పులు చేసి స్థలాలు కొని, ఇళ్ళు కట్టుకున్న పేద, మధ్యతరగతి ప్రజలపై పన్నులు పెంచి, పెనాల్టీలు వేసి శిక్షించడం తగునా? పలు గ్రామాలను%ా%మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం చేశారు. దీనితో పంచాయితీలలో కంటే అధికంగా పన్నులు పెరిగి విలీన గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఈ ఇళ్లకు అత్యధిక భాగం ప్లాన్లు ఉండవు. ఇప్పుడు వాటిని అనధికార కట్టడాలుగా గుర్తిస్తే, విలీన ప్రాంతాలలో ప్రతి ఒక్కరి పైన 100 శాతం పైన పెనాల్టీ పడే ప్రమాదం ఉంది. ఇంటి పన్నుపై అదనంగా 8 శాతం గ్రంథాలయ సెస్ వసూలు చేస్తున్నారు. ఇంటి పన్ను పెరగగానే గ్రంథాలయ సెస్ పెరుగుతుంది.

# సుంకరి నరసవ్వ ను పరామర్శించిన ఎంపీ చామల



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ మాజీ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్, తల్లి సుంకరి నరసవ్వ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల హైదరాబాద్ లోని ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం, స్వగ్రామం ఆకునూరు లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నర్సవ్వను, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గురువారం శ్రీధర్ గౌడ్ నివాసానికి వెళ్లి, వారి తల్లి ఆరోగ్య పరిస్థితి విషయాలను అడిగి తెలుసుకొని, అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులకు గురికావద్దని వారి కుటుంబానికి ధైర్యాన్నిస్తూ అండగా ఉంటానని ఎంపీ తెలిపారు. చామల వెంట ఉన్నవారిలో కాంగ్రెస్ చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, మద్దూరు మండల మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పల్లె కనకయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# వ్యక్తి దారుణ హత్య..

## వివాహేతర సంబంధమే హత్య కు కారణంగా.తెలుస్తుంది..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

పథకం వికటించి ఓ వ్యక్తి దారుణ హత్యకు దారితీసిన సంఘటన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది,పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం సయ్యద్ డానీష్(27),బిలాల్(30) ఇద్దరు జగద్గిరిగుట్ట చెందిన వ్యక్తులు,బిలాల్ సయ్యద్ డానీష్ తల్లి తో అక్రమ సంబంధం పెట్టుకున్నాడనే కారణంతో ఇరువురి మధ్య తరచుకు గొడవలు జరిగేవి పలు సార్లు మందలించిన బిలాల్ తీరు మారకపోవడంతో అతనిని అంతమొందించాలని సయ్యద్ డానీష్ నిర్ణయించుకున్నాడు ఈ క్రమంలో ఓ పథకం ప్రకారం హత్య చేసేందుకు నిర్ణయం తీసుకున్నాడు సయ్యద్ డానీష్ మద్యం సేవించేందు పిలిచాడు,ఇద్దరు ఓ క్యాబ్ లో మొదట సూరారంలోని కట్టమైసమ్మ చెరువు దగ్గర బార్ లో మద్యం సేవించారు,అనంతరం అక్కడ నుండి గాజుల రామారం చెరువు దగ్గరకి వెళ్ళి మద్యం సేవించారు,బిలాల్ యూరిన్ కు వెళ్లాడాన్ని గమంచిన సయ్యద్ డానీష్ అతని దగ్గర ఉన్న కత్తితో వెనక నుండి పొడిచేందుకు ప్రయత్నించగా అస్లాం అనే టాక్షి డ్రైవర్ గమనించి హంతకున్ని అలర్ట్ చేయడంతో వెంటనే అలర్ట్ అయిన హంతకుడు అతని దగ్గర ఉన్న కత్తిని లాక్కొని విచక్షణా రహితంగా దాడి చేయడంతో సయ్యద్ డానీష్ అక్కడికి అక్కడే మృతి చెందాడు,అక్రమ సంబంధమే గొడవకు దారితీసినట్లు సమాచారం.కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న సూరారం పోలీస్ లు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ భరత్ కుమార్ తెలిపాడు...

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

## కమిషన్ ముందు చర్చించే అంశాలపై కేసీఆర్ చర్చలు

## హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కేసీఆర్

**గజ్వేల్, అక్షిత ప్రతినిధి:**

కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్‌ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన ప్రక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు. కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ-వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా

## ఆపరేషన్ సింధూర్‌పై విమర్శలా

## పీవోకేను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా

## పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం

## కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు

## మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, అక్షిత బ్యూరో :**

భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివొకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోడీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్లితే.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు.. తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికార ఘర్షణలపై మేము ఎందుకు మాట్లాడాలి? తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం అని కిషన్ రెడ్డి అన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట




# పంజాబ్ బ్యాటింగ్ పై దిగ్గజ క్రికెటర్ మండిపాటు

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ క్వాలిఫయర్ 1 రంజుగా సాగుతుందని ఆశించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. లీగ్ దశలో తిరుగులేని విజయాలతో దూసుకెళ్లి, టాప్ పొజిషన్ లో నిలిచిన పంజాబ్ కింగ్స్ .. తమ పాత తరహా ఆటనే మరోసారి పునరావృతం చేసింది. ముఖ్యంగా నిర్లక్ష్య పూరిత బ్యాటింగ్ ప్రదర్శనతో నిరాశ పరిచింది. తాజాగా పంజాబ్ బ్యాటర్ల శైలిని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ తూర్పార పట్టాడు. క్వాలిఫయర్ 1 లాంటి మ్యాచ్ లో ఇలాంటి బ్యాటింగ్ ప్రదర్శనను అస్సలు ఎక్స్పెక్ట్ చేయలేదని వాపోయాడు. తమ షాట్లతో బ్యాటర్లు సూసైడ్ లాంటి ఆటతీరును ప్రదర్శించాడని ధ్వజమెత్తాడు. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ 14.1 ఓవర్లలో 101 పరుగులకు ఆలౌటవగా, ఆర్సీబీ కేవలం పది ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేసి ఫైనల్లోకి అర్హత సాధించింది. ఈ టోర్నీలో ఆర్సీబీ నాలుగోసారి ఫైనల్ కు చేరగా, 9 ఏళ్ల తర్వాత ఈ ఘనతను సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ బౌలర్లు అనవసరమైన దూకుడు షాట్లతో వికెట్లు పారేసుకున్నారు. ఆరంభంలో యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య నేరుగా ఫీల్డర్ చేతుల్లోకి బంతిని కొట్టడంతో ప్రారంభమైన వికెట్ల పతనం అలా అలా సాగుతూనే ఉంది. ముఖ్యంగా ప్రభ్ సిమ్రాన్ సింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, జోష్ ఇంగ్లీస్ పేసర్ల బౌలింగ్ లో స్లాగ్ షాట్లకు ప్రయత్నించి వికెట్లు పారేసుకున్నారు. నిజానికి నాలుగో ఓవర్లోనే రెండు వికెట్లు కోల్పోయిన దశలో బాధ్యతా రహితమైన షాట్ ఆడి, శ్రేయస్ వికెట్ పారేసుకున్నాడని గావస్కర్ మండిపడ్డాడు. ఇక సుయాశ్ శర్మ సంధించిన గూగ్లీలను రీడ్ చేయడంలో విఫలమైన బ్యాటర్లు వికెట్లు పారేసుకున్నారు. ఈ మ్యాచ్ లో చెరో మూడు వికెట్లతో జోష్ హేజిల్ వుడ్, సుయాష్ సత్తా చాటారు. ఇక అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనకు గాను సుయాశ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. టేబుల్ టాపర్ గా నిలిచి, టాప్-2లో ప్లేస్ దక్కించుకున్నందుకుగాను పంజాబ్ కు ఫైనల్ చేరేందుకు మరో చాన్స్ దక్కనుంది. జూన్ 1న జరిగే క్వాలిఫయర్ 2లో విజయం సాధిస్తే, ఎంచక్కా ఫైనల్ కు చేరుకోవచ్చు. అక్కడ ఆర్సీబీతో ప్రతీకార మ్యాచ్ ఆడొచ్చు. ఐపీఎల్లో ప్లే ఆఫ్ మ్యాచ్ ల ద్వారా టాప్ -2లో నిలిచిన జట్లకు ఫైనల్ చేరేందుకు రెండు అవకాశాలు ఉంటాయి. ఈ అవకాశాన్ని అయినా సద్వినియోగం




చేసుకోవాలని పంజాబ్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇక ఈనెల 30న అంటే శుక్రవారం జరిగే ఎలిమినేటర్ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు.. క్వాలిఫయర్ 2కి అర్హత సాధిస్తుంది. అక్కడ పంజాబ్ తో మ్యాచ్ ఆడుతుంది. ఏదేమైనా అద్భుత ఆటతీరుతో ప్లే ఆఫ్స్ కు చేరిన పంజాబ్.. ఇలా చెత్త ఆటతీరుతో క్వాలిఫయర్ 1లో ఓడిపోవడం ఆ జట్టు అభిమానులను బాధిస్తోంది. మరోవైపు సునాయసంగా క్వాలిఫయర్ 1ను క్లియర్ చేసి, నాలుగో సారి ఫైనల్ కు చేరిన ఆర్సీబీని చూసి, ఆ జట్టు అభిమానులు ఫుల్ పార్టీ మూడ్ లోకి వెళ్లి పోయారు.



# మ్యాచ్‌లో ప్రీతి జింటా రియాక్షన్ వైరల్

**అక్షిత ప్రతినిధి :**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్వాలిఫైయర్-1లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు పంజాబ్ కింగ్స్‌పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించి నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లింది. ముల్లంపూర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. లీగ్ దశలో రాణించిన బ్యాటర్లు, కీలకమైన క్వాలిఫయర్ 1లో నిరాశపరచడంతో జట్టుకు భారీ ఓటమి తప్పలేదు. దీంతో పంజాబ్ కింగ్స్ కో-ఓనర్ ప్రీతి జింటా చాలా నిరాశకు లోనయ్యారు. ఆమె రియాక్షన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.టాస్ గెలిచి %=జదీ% కెప్టెన్ రజత్ పాటిదార్ ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయం తీసుకున్నాడు. పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్‌లో పవర్ ప్లేలోనే దాదాపు ముగిసింది. పవర్ ప్లేలో ప్రియాన్ష్ ఆర్య (7), ప్రభ్ సిమ్రన్ సింగ్ (18), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (2) పెవిలియన్ చేరుకున్నారు. జోష్ ఇంగ్లీష్‌ను జోష్ హేజెల్‌వుడ్ ఔట్ చేశాడు దాంతో 38 పరుగులకు పంజాబ్ పవర్ ప్లేలోనే నాలుగో వికెట్ సైతం కోల్పోయింది. పంజాబ్ ఏ దశలోనూ కోలుకోలేదు.ఆ తర్వాత నేహాల్ వధేరా (8), శశాంక్ సింగ్ (3) సైతం తమ వికెట్లు సమర్పించుకున్నారు. ఈ పరిస్థితుల్లో పంజాబ్ కింగ్స్ ముషీర్ ఖాన్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా దించింది. కానీ తను ఖాతా తెరవకుండానే డకౌటై వెనుదిరిగాడు. మార్కస్ స్టోయినిస్ (26), అజ్మతుల్లా ఒమర్‌జై (18) కొద్దిసేపు పరుగులు చేసేందుకు ప్రయత్నించారు. ఆర్సీబీ స్పిన్నర్ సుయాష్ శర్మ వేసి బంతిని అంచా వేయలేకపోవడంతో స్టోయినిస్ బౌల్డ్ అయ్యాడు. దాంతో పంజాబ్ పరిస్థితి మరింత ఘోరంగా తయారైంది. అతికష్టమ్మీద పంజాబ్ స్కోరు 100 దాటించారు. క్వాలిఫైయర్ లాంటి పెద్ద మ్యాచ్‌లో పంజాబ్ జట్టు కేవలం 101 పరుగులకు ఆలౌట్ అయింది. తద్వారా క్వాలిఫయర్, నాకౌట్ లాంటి కీలక మ్యాచ్ లలో అత్యల్ప స్కోరులో నాలుగో స్థానంలో పంజాబ్ నిలిచింది.ఈ సీజన్‌లో జట్టు విజయాలు చూసి ప్రీతి జింటా మురిసిపోయారు. ప్రతి మ్యాచ్‌లో స్టేడియంలో కనిపించిన ఆమె చాలా సంతోషంగా కనిపించారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో పంజాబ్ కీలక విజయాలు సాధించి, అనూహ్యంగా 10 ఏళ్ల తరువాత క్వాలిఫయర్స్ కు, 11 ఏళ్లకు క్వాలిఫయర్ 1కు చేరింది.

# బ్యాంకింగ్ మోసాలు 36 వేల కోట్లు..

## బెడిసికొడుతున్న రిజర్వు బ్యాంక్ ప్రయత్నాలు

## 2024-25లో తగ్గిన ఫ్రాడ్.. నష్టాలు మూడింతలు

## రిజర్వుబ్యాంక్ వార్షిక నివేదికలో వెల్లడి

**ముంబై,**

బ్యాంకింగ్‌లో మోసాలను నియంత్రించడానికి రిజర్వు బ్యాంక్ చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. రుణ ఖాతాలు, డిజిటల్ చెల్లింపులకు సంబంధించి సంఖ్య పరంగా తగ్గినప్పటికి విలువ పరంగా చూస్తే మాత్రం మూడింతలు పెరిగాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రిజర్వు బ్యాంక్ విడుదల చేసిన తన వార్షిక నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 36,014 కోట్ల విలువైన మోసాలు జరిగాయని తెలిపింది. అంతక్రితం ఏడాది రూ. 12,230 కోట్ల మోసాలు జరిగాయి. సంఖ్యపరంగా చూస్తే మాత్రం 2023-24లో 36,060 మోసాలు జరగగా, ఆ తర్వాతి ఏడాదికిగాను 23,953కి తగ్గాయి. ప్రధానంగా 122 కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు గడిచిన ఆర్థిక సంవత్సరంలో వర్గీకరించడం వల్లనే విలువ భారీగా పెరిగిందని తెలిపింది. బ్యాంకింగ్ మోసాల్లో డిజిటల్ పేమెంట్లు, కార్డు, ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా ఉన్నాయని పేర్కొంది. మొత్తం మోసాల్లో 60 శాతం మోసాలు ప్రైవేట్ రంగ బ్యాంకుల్లోనే జరిగాయని తెలిపింది. మొత్తం విలువల్లో వీటి వాటా 71 శాతంగా ఉన్నది. కార్డు/ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా 13,516గా నమోదయ్యాయి. మొత్తం 23,956 మోసాల్లో వీటి వాటా 56.5 శాతంగా ఉన్నది. లక్ష రూపాయల కంటే అధికంగా నమోదైన మోసాల గురించి ఆర్బీఐ వివరించింది.

### 25% పెరిగిన కరెన్సీ ప్రింటింగ్ ఖర్చులు


కరెన్సీ ప్రింటింగ్ కోసం పెట్టే రిజర్వుబ్యాంక్ గరిష్ఠ స్థాయిలో ఖర్చు చేస్తున్నది. గతేడాదికిగాను కరెన్సీల ప్రింటింగ్ కోసం రూ. 6,372.8 కోట్ల నిధులను ఖర్చు చేసింది. అంతక్రితం ఏడాది ఖర్చు చేసిన రూ. 5,101.4 కోట్లతో పోలిస్తే 25 శాతం పెరిగినట్టు తన వార్షిక నివేదికలో వెల్లడించింది. నోట్లు సంఖ్య ఆరు శాతం అధికం కాగా, విలువ పరంగా చూస్తే 5.6 శాతం పెరిగాయి. కరెన్సీ ప్రింటింగ్‌లో రూ. 500 నోట్ 86 శాతం వాటా కలిగివున్నది. క్రితం ఏడాదితో పోలిస్తే స్వల్పంగా తగ్గింది. అలాగే రూ. 10 డినామినేషన్ బ్యాంక్ నోట్ వాటా 16.4 శాతంగా ఉన్నది. మొత్తం బ్యాంక్ నోట్ల సర్క్యులేషన్‌లో రూ. 10, రూ. 20, రూ. 50 మొత్తంగా 31.7 శాతం వాటా కలిగివున్నది. రెండేండ్ల క్రితం రద్దు చేసిన రూ. 2 వేల నోట్లలో ఇప్పటి వరకు 98.2 శాతం నోట్లు బ్యాంకుల వద్ద జమ అయ్యాయి. ప్రస్తుతం మార్కెట్లో రూ. 2, 5, 10, 20, 50, 100, 200, 500 నోట్లు చలామణిలో ఉన్నాయి.

### బ్యాలెన్స్ షీట్ పెరుగుదల

రిజర్వు బ్యాంక్ బ్యాలెన్స్ షీట్ ఏడాది ప్రాతిపదికన 8.20 శాతం ఎగబాకి రూ. 76.25 లక్షల కోట్లకు చేరుకున్నది. నగదు నిల్వలు అత్యధికంగా ఉండటంతో గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్..కేంద్ర ప్రభుత్వానికి రూ. 2.69 లక్షల కోట్ల డివిడెండ్ చెల్లింపులు జరిపింది. పసిడి ఆస్తులు 52.09 శాతం అధికమవగా, దేశీయ పెట్టుబడులు 14.32 శాతం, విదేశీ ఇన్వెస్ట్‌మెంట్లు 1.70 శాతం అధికమయ్యాయి.

### పసిడి నిల్వలు హైజంప్

రిజర్వు బ్యాంక్ వద్ద ఉన్న పసిడి నిల్వలు రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్ విడుదల చేసిన వార్షిక నివేదికలో పసిడి విలువ ఏడాది ప్రాతిపదికన 57.12 శాతం ఎగబాకి రూ. 4,31,624.8 కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. అదనంగా 54.13 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడంతోపాటు ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడం వల్లనే విలువ పెరిగిందని వెల్లడించింది. మార్చి 31, 2024 నాటికి గోల్డ్ రిజర్వులు రూ. 2,74,714.27 కోట్లుగా ఉన్నది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## నూతన గనులను సాధించుకోవాలి

### కోలిండియా, సింగరేణిపై కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,**

వచ్చే రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వరంగ బొగ్గు సంస్థలు డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తం కావాలని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు అందుబాటులోకి తీసుకురావచ్చని, తద్వారా విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గి ప్రజలకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశానికి కోలిండియా, సింగరేణి ఉన్నతాధికారులు హాజరయ్యారు. సింగరేణి సీఎండీ ఎన్ బలరాం హైదరాబాద్ సింగరేణిభవన్ నుంచి సమీక్షలో పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కంపెనీ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పలు సూచనలు చేశారు. కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలని సూచించారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతిని మెరుగుపరచాలని కోరారు.



# మైసమ్మ పండుగ వేడుకలకు ఆహ్వానించిన కొమ్మూరి



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం రాంపూర్ గ్రామంలో జూన్ 4,5 తేదీలలో జరిగే మైసమ్మ పండుగ వేడుకలకు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని ఆహ్వానించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, మాజీ సర్పంచ్ రంగు శివ శంకర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ బండారు కనకయ్య, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బందిగ రాకేష్ కృష్ణన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, రాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగు తిరుపతి గౌడ్, నాయకులు శవల్ల రాజయ్య, మొగిలి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి..

**ఆర్ కృష్ణయ్య, భేరి రామ్ చందర్ యాదవ్ డిమాండ్**



**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి..**

విద్యానగర్ బిసి భవన్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపి ఆర్ కృష్ణయ్య , బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ స్థానిక సంస్థల్లో( సర్పంచ్, ఎం.పి.టి.సి, జెడ్ పి. టి సి మున్సిపల్ కార్పొరేషన్)లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కల్పించిన తర్వాతే ఎలక్షన్లు నిర్వహించాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రవర్ణ పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి పూర్తి ఫీజులను ప్రభుత్వం భరించాలి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలనీ కోరారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, కృష్ణ చారి, రమేష్ గౌడ్, సురేష్ ముదిరాజ్, రజక సంఘం వెంకటేష్, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, శేరిలింగంపల్లి మండల్ బీసీ సంఘం అధ్యక్షులు వల్లెపు మాధవరావు, గొల్ల ప్రసాద్ యాదవ్, వేణుగోపాల్, మరియు బీసీ సంఘం నాయకులు హాజరయ్యారు.

# గ్రానైట్ అండ్ టైల్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ ని సత్కరించిన మున్నూరుకాపు ప్రముఖులు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా గ్రానైట్ అండ్ టైల్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తెడ్డు రమేష్ ఎలక్ట్రీషన్స్ యూనియన్ అధ్యక్షుడిగా ముత్యాల గోవర్ధన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరిని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ రిటైర్డ్ పోలీస్ అధికారి కేదాసు నర్సయ్య ప్రలపనేని నాగయ్యల ఆధ్వర్యంలో మున్నూరుకాపు ప్రముఖులు ఘనంగా సన్మానించారు. రమేష్ గోవర్ధన్ లు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కర్నాటి సోమయ్య కొలనుపాక యుగంధర్ ప్రముఖ న్యాయవాది మూరగుండ్ల శ్రీధర్ గోగం సురేష్,ద్రాక్షపల్లి రాంచందర్ బొగ్గారపు మల్లేష్ రావు ముత్యాల శ్రీకాంత్ మహేష్ తదితర ప్రముఖులు శాలువాలతో సన్మానించారు. ఆ తర్వాత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీని శాలువాతో సత్కరించారు.

## విద్యార్థి దశలోనే జీవిత మార్గం ఎంచుకొని లక్ష్యాల్ని చేరాలి

వరంగల్, అక్షిత బ్యూరో:

శుక్రవారం వరంగల్ లోని మై చాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే 19 - 23 వరకు దేశాయిపేటలో సమ్మర్ క్యాంప్ నిర్వహించినారు. బాలుర కొరకు అస్లీ చాంపియన్, బాలికల కొరకు సూపర్ స్మార్ట్ శక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చి హాల్లో బాల బాలికలు సంరక్షణ అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సిడబ్ల్యుసి చైర్మన్ వసుధ మాట్లాడుతూ పిల్లలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని ఆన్ లైన్ లో గేమ్స్ ఆడటం వలన ముఖ్యంగా బెట్టింగ్ ఆప్స్ గేమ్స్ ఆడటం వలన చాలా మోసాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమం లో డాక్టర్ మనోహర్ మాట్లాడారు. క్యాంప్ లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కార్పోరేటర్ సురేష్ జోషి,జన్ను అహరోన్, క్రాంతి, ఫౌండేషన్ నిర్వహకులు రత్న శ్రీ,, సౌమ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# అలసత్వం వీడి.. అభివృద్ధికి అంకితమవ్వాలి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు







**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు ఉద్యోగులు రాష్ట్ర అవతరణ దినోత్సవం నుండి పునరంకితం కావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ప్రాదామ్య పథకాలైన దాన్యం సేకరణ, వ్యవసాయం, రుతుపవనాలు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి పథకాలపై ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించి నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పంటలు, ధాన్యం సేకరణ, నీటిపారుదల విషయంలో రాష్ట్రంలోనే అత్యధికంగా ఉన్న జిల్లాగా పేరు గాంచిందని, నల్గొండ జిల్లా భారతదేశానికి భాండాగారంగా నిలవాలని ఆకాంక్షించారు. నల్గొండ జిల్లా సర్వతోముఖాభివృద్ధి రాష్ట్రానికి మార్గదర్శకం కావాలని అన్నారు. అధికారులు ఇప్పటి వరకు ఉన్న నిర్లిప్తతని వదిలేసి పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేయాలని, ముఖ్యంగా రానున్న రాష్ట్ర అవతరణ దినోత్సవం నుండి ప్రజల సేవకు అందరు కలిసి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారులందరూ మరింత ప్రతిభావంతంగా పనిచేయాలని కోరారు. ఇరిగేషన్ విషయంలో కృష్ణా జలాలను పూర్తిగా వాడుకునేందుకు తమ హయాంలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ ను పూర్తి చేస్తామని చెప్పారు. వివిధ పథకాల అమలులో ప్రజాప్రతినిధుల సూచనలు పరిగణలోకి తీసుకోవాలని, సంక్షేమానికి సంబంధించి శాసనసభ్యుల మాటే చివరి మాటగా పాటించాలని ,అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . వర్షాకాలం లోపు సివిల్ పనులన్నింటికీ టెండర్లు, ఇతర అనుమతులన్నీ పూర్తి చేసుకుని వర్షాలు తగ్గిన వెంటనే పనులు చేపట్టే విధంగా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఈ సంవత్సరం లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములను మంజూరు చేస్తామని, ఇందుకుగాను స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్లతో ఆయన కోరారు. నల్గొండ జిల్లాకు అదనంగా ఏఈఓలు కావాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు




ఏఈఓలను నియమించుకునే అధికారం కలెక్టర్లకు ఇచ్చామని, అందువల్ల వెంటనే అవసరమైనంత మంది ఏఈ ఓ లను నియమించుకుని ప్రభుత్వానికి అనుమతి కోసం రాయాలని ఆయన సూచించారు. జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పెంచేందుకు అవకాశం ఉందని, అందువల్ల రైతులు పామాయిల్ తోటలు పెంచాలని, ప్రత్యేకించి నల్గొండ, సూర్యాపేట జిల్లాలో ఎక్కువ అవకాశం ఉన్నందున సూర్యాపేట నల్గొండ మధ్యన ఆయిల్ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. వరి పంట వేసి ఇబ్బందులు పడవద్దని, అలాగే ఎరువులు ,యూరియా వాడకాన్ని తగ్గించాలని, డిమాండ్ ఉన్న పంటలు వేయాలని రైతులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం అత్యధికంగా ధాన్యం సేకరణ చేయడం పట్ల జిల్లా కలెక్టర్లను ప్రత్యేకించి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని అభినందించారు. వచ్చే సీజన్ నుండి అన్ని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని శుభ్రపరిచే యంత్రాలు , ధాన్యం ఆరబెట్టే యంత్రాలను ఇస్తామని ,ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వీటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సాధించలేని విధంగా దాన్యం సేకరణ తెలంగాణ రాష్ట్రంలో చేయడం జరిగిందని, మే 29, 2023 నాటికి రాష్ట్రంలో యాసంగిలో కేవలం 47 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్నీ కొంటె, ఈ సంవత్సరం మే 29 నాటికి 67 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని , గత సంవత్సరంతో పోలిస్తే 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువగా కొన్నామని తెలిపారు. 2023లో యాసంగిలో ధాన్యం అమ్మిన రైతులకు 3,600 కోట్ల రూపాయలు చెల్లిస్తే, తమ ప్రభుత్వం ఈ సంవత్సరం 13250 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించడం జరిగిందని తెలిపారు. సన్నబియ్యం పై సుమారు 10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, గతంలో రెండు కోట్ల 87 లక్షల మందికి పది వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి దొడ్డు బియ్యం అందించగా, 70% అక్రమంగా తరలించబడిందని, తమ ప్రభుత్వం సన్న బియ్యం పండించిన రైతులకు 500 బోనస్ ఇచ్చామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కేజీల బియ్యం ఉచితంగా ఇస్తున్నామని , అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, రానున్న రోజుల్లో బియ్యంతో పాటు, ఇతర రేషన్ సరుకులు ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. రానున్న 5 సంవత్సరాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. కాలేశ్వరం లేకున్నప్పటికీ ఈ వర్షాకాలం యాసంగిలో రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిందని తెలిపారు. ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి అన్ని ప్రాజెక్టులకు ఆయకట్టు ప్లాన్ సంసిద్ధంచేసి ముందే ప్రకటిస్తామని, ఎస్సారెస్పీలో ఒండ్రు మట్టి తొలగించడంతో పాటు, రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులలో ఒండ్రు మట్టిని తొలగించి ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటామని,గతంలో మొదలు పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తిచేస్తామని, నిధులు అవసరమైతే ప్రతిపాదనలు పంపించాలని, ఈ డబల్ బెడ్ రూమ్ ఇళ్లకి సంబంధించి లబ్ధిదారులను సంబంధిత శాసన సభ్యులు, ఇంచార్జి మంత్రుల ద్వారా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలకు అర్హులను ఎంపిక చేయాలని, ఎట్టి పరిస్థితులలో నిబంధనలను ఉల్లంఘించవద్దని ఎవరైనా అనర్హులు ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు . రాజీవ్ యువ వికాసంలో బ్యాంకర్లు లబ్ధిదారుల సిబిల్ స్కోర్ ను అడగ వద్దని అన్నారు. అన్ని పథకాలను అర్హత ఉన్న వారికే ఇవ్వాలని, ఎట్టి పరిస్థితులలో అర్హత నిబంధనలను అధిగమించవద్దని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు అదనపు గోడౌన్లు ఇవ్వాలని వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట ఫారెస్ట్ భూములన్నిటికి తిరిగి పచ్చదనం తీసుకువచ్చేలా అవసరమైతే తన ఎమ్మెల్యే నిధుల నుండి నిధులు ఇవ్వడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. అధికారులు అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయాలని, రాష్ట్రం దేశంలోనే ముందుండేలా పని చేయాలని, జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి 24 గంటలు అందుబాటులో ఉండి పారదర్శకంగా పనిచేయాలని, అలసత్వాన్ని వీడాలని, అవినీతిని సహించేది లేదని, ప్రత్యేకించి రెవెన్యూ, పోలీసు శాఖల్లో ఎలాంటి అవినీతి, అక్రమాలు, లంచగొండితనం ఉండరాదని, ప్రతి పథకం నిరుపేదలకు అందుబాటులో ఉండాలని, వచ్చే సమీక్ష సమావేశాలలో సాధారణ పరిపాలనకు సంబంధించిన అంశాలపై సమీక్షించడం జరుగుతుందని, గడచిన పదేళ్లలో అధికారులు అలసత్వం ,అవినీతికి ఎక్కువగా అవకాశాలు ఉండేవని, తమ ప్రభుత్వంలో వాటన్నిటిని విడనాడాలని హెచ్చరించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 12 లక్షల భూములు సాగులో ఉన్నాయని, గతంతో పోలిస్తే ఈ సంవత్సరం రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎక్కువగా పండించామని, ఇందుకుగాను జిల్లా కలెక్టర్ ను ఆయన అభినందించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాను అన్నింటిలో ముందు ఉంచేందుకు అధికారులు ఇలాగే ముందుకు వెళ్లాలని, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కలెక్టర్లది ముఖ్య పాత్రని, సన్న బియ్యం వల్ల ప్రభుత్వానికి మంచి పేరువచ్చిందని, రాజీవ్ యువ వికాసం ద్వారా వేలాది మంది యువతకు స్వయం ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, నైపుణ్యాల అభివృద్ధి వల్ల వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు. నల్గొండ జిల్లాలో ధాన్యం ఉత్పత్తి ఎక్కువగా ఉన్నందున అదనపు గోదాముల అవసరం ఉందని, అందువల్ల అదనపు గోదాములు మంజూరు చేయడమే కాకుండా, క్లస్టర్లను, ఏఈవో పోస్టులను మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. తన శాఖ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లా కు అత్యధికంగా 1700 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని ఆయన వెల్లడించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఇంకా కొంతమంది మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఈ అంశంపై దృష్టి సారించాలని, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అనర్హులు జాబితాలో లేకుండా చూసుకోవాలని, ఏలాంటి ఫిర్యాదులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు . ఆలేరు శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ముందుగానే ధాన్యం సేకరణ పూర్తి చేయడం వల్ల రైతులు సంతోషంగా ఉన్నారని, అలాగే ఇరిగేషన్ పనులు నడుస్తున్నాయని తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులకు ఇసుక ఇచ్చేందుకు మిర్యాలగూడలో ఇసుక డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాలని కోరారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు వానకాలం పంటలపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా వానకాలం సీజన్ కు సంబంధించి విత్తనాలు, ఎరువులు సిద్ధం చేయాలని ,ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అవకతవకలకు తావు ఇవ్వకుండా చూడాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేయడం సంతోషమని ,సన్న బియ్యం పై మంచి అభిప్రాయం ప్రజల్లో ఉందని, ఎంతో మంది గుడిసెల్లో నివసించే వారికి ఇల్లు రాలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు రావడం సంతోషమని అన్నారు. మరో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ధాన్యం సేకరణ చివరికి వచ్చినప్పటికీ, ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని ,ఇందిరమ్మ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారణ చేసుకోవాలని, రైతులు నకిలీ విత్తనాలు బారినపడకుండా దృష్టి కేంద్రీకరించాలని, పేదలకు ఇళ్లు వచ్చేలా అనర్హులకు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు . రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల అనర్హులకు రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్ళు, భూభారతి, వ్యవసాయంపై సూర్యాపేట జిల్లాకు సంబంధించిన వివరాలను తెలియజేయగా, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వారి వారి జిల్లాలకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ సమావేశానికి వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ,కలెక్టర్లు ,జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# పవన్ కళ్యాణ్ జోరు మాములుగా లేదు.. 4 గంట్లోనే డబ్బింగ్ పూర్తి చేశారా..!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం

జూన్ 12న విడుదల కానున్న విషయం తెలిసిందే. సరిగ్గా రెండు వారాలలో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చి పవన్ అభిమానులకి మంచి వినోదం పంచనుంది. ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఎప్పటినుండో ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే పవన్ కళ్యాణ్ ఈ సినిమా పెండింగ్ సినిమాలను కంప్లీట్ చేసే పనిలో బిజీగా ఉన్నారు. పగలు షూటింగ్ చేస్తూ.. రాత్రి డబ్బింగ్ చెపుతూ.. సినిమాలపట్ల తనకు ఉన్న అంకింత భావాన్ని చాటుకున్నారు. హరిహర వీరమల్లు కోసం నాలుగు గంటల్లోనే పవన్ డబ్బింగ్ పూర్తి చేసినట్టు తెలుస్తుంది. ఇతర సినిమాలతో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, షూటింగ్ ముగించిన తర్వాత రాత్రి 10 గంటలకు డబ్బింగ్ ప్రారంభించి, కేవలం 4 గంటల్లోనే డబ్బింగ్ మొత్తం పూర్తి చేశారు.



# నిజాయతీని విడిచిపెట్టను

'స్పిరిట్' కథను లీక్ చేశారంటూ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా ఇటీవల ఓ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. వ్యక్తి ఎవరో చెప్పకుండా ఆయన నర్మగర్భంగా పెట్టిన ఆ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. ఇటీవల 'స్పిరిట్' సినిమా నుంచి నటి దీపికా పదుకోన్‌ని తప్పించిన నేపథ్యంలో.. 'స్పిరిట్' కథను ఆమే లీక్ చేసి ఉంటుందని, ఆమెను ఉద్దేశించే సందీప్ ఆ పోస్ట్ పెట్టారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో రీసెంట్‌గా ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న దీపిక.. అక్కడి మీడియాతో మాట్లాడిన మాటలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. 'జీవితంలో బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలంటే నిజాయతీ ముఖ్యం. నేను దానికే విలువిస్తా. క్లిష్టపరిస్థితుల్లో నా మనసు చెప్పేదే వింటా. ఆ తర్వాతే నిర్ణయాలు తీసుకుంటా. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొంటా. ఈ క్రమంలో నా నిజాయతీని మాత్రం విడిచిపెట్టను' అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు సందీప్‌రెడ్డి పోస్ట్‌కు కౌంటర్‌గానే అని పలువురు భావిస్తున్నారు.



# హృద్యమైన ప్రణయగాథ

'మ్యాడ్' ఫేమ్ అనంతిక సనీల్ కుమార్ కథానాయికగా నటిస్తున్న చిత్రం '8 వసంతాలు'. ఫణీంద్ర నర్సెట్టి దర్శకుడు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది. ఈ చిత్రాన్ని జూన్ 20న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో కథానాయిక అనంతిక చీరకట్టులో అందంగా కనిపిస్తున్నారు.పొయెటిక్ ఫీల్‌తో సాగే ప్రేమకథా చిత్రమిదని.. ప్రేమ, ఎడబాటు, వేదన ప్రధానాంశాలుగా ఈ సినిమా తెరకెక్కిందని చిత్ర బృందం పేర్కొంది. హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రచన-దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి.



# నమ్మకం నిజమో కాదో మీరే చెప్పాలి

'నేను కొన్ని బ్యాడ్ ఫిల్మ్స్ చేశా. వాటన్నింటినీ మరిచిపోయి, నేను చేసిన మంచి సినిమాలనే గుర్తుపెట్టుకున్నందుకు తెలుగు అభిమానులకు థాంక్స్. నేను 15 తెలుగు సినిమాల్లో నటిస్తే.. అందులో 13 విజయాలను సాధించాయి. విజయాలను మీరిచ్చారు. ఫ్లాపులు మాత్రం నేనే ఇచ్చాను. ఇది తీర్చలేని రుణం. 'థగ్‌లైఫ్' సినిమాను జూన్ 5న మీకు అందిస్తున్నా. నిజంగా గ్రేట్ ఫిల్మ్ ఇది. నాతోపాటు ఈ సినిమాలోని ప్రతీ ఒక్కరూ అద్భుతమైన పాత్రలు చేశారు. గొప్ప సినిమా చేశామని మేమంతా నమ్ముతున్నాం. మా నమ్మకం నిజమా? కాదా? అనేది మీరే చెప్పాలి.' అన్నారు కమల్‌హాసన్..'నాయకన్' వచ్చిన 38ఏండ్ల విరామం తర్వాత మణిరత్నం దర్శకత్వంలో కమల్‌హాసన్ నటించిన పాన్ ఇండియా గ్యాంగ్‌స్టర్ డ్రామా 'థగ్‌లైఫ్'. శింబు, త్రిష, అభిరామి, నాజర్ కీలక పాత్రధారులు. కమల్‌హాసన్, ఆర్.మహేంద్రన్, మణిరత్నం, శివ అనంత్, ఉదయ్‌నిధి స్టాలెన్ నిర్మాతలు. జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానుంది. వేడుకలో అభిమానులను ఉద్దేశించిన కమల్‌హాసన్ మాట్లాడారు.



# సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్

టాలీవుడ్‌లోకి సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్ పేరుతో కొత్త ప్రొడక్షన్ హౌస్ ఎంట్రీ ఇచ్చింది. గురువారం ఈ సంస్థ లోగోను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్ అధినేత జేజే మాట్లాడుతూ 'చిత్ర నిర్మాణరంగంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉంది.ఫిల్మ్ ఛాంబర్‌లోనూ మా సంస్థను రిజిస్టర్ చేయించాం. మా బ్యానర్ ద్వారా నూతన ప్రతిభావంతుల్ని ప్రోత్సహిస్తూ, కొత్త కథల్ని తెరపైకి తీసుకురావడానికి ప్రయత్నిస్తాం. త్వరలో ఓ భారీ చిత్రాన్ని ప్రారంభించబోతున్నాం' అన్నారు.



# అపర్ణ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ పై జిల్లా విద్యాశాఖ కొరడా



**రాజేంద్రనగర్, మే30(అక్షిత ప్రతినిధి)**

గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీలో అపర్ణ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ పై జిల్లా విద్యాశాఖ కొరడా జులిపించింది. పుప్పాలగూడ శ్రీరామ్ నగర్ కాలనీలో అపర్ణ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కూల్లో కనీస సౌకర్యాలు లేకుండా స్కూల్ నిర్వహిస్తున్న అపర్ణ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ఎంఈవో విజయ్ కుమార్ అనుమతులు రద్దు చేసి, స్కూల్న సీజ్ చేశారు. గతేడాది నుంచే తల్లిదండ్రుల దగ్గర నుంచి ఈ పాఠశాలపై ఎన్నో ఫిర్యాదులు వస్తున్నాయి. కనీస సౌకర్యాలు కల్పించకుండా, విద్యార్హత గల టీచర్లను పెట్టుకోకుండా విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతుందని ఈ స్కూల్ యాజమాన్యం. ఈ విషయాలపై గత ఏడాదే అపర్ణ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ యాజమాన్యాన్ని హెచ్చరించామని, అయినా సౌకర్యాలు కల్పించకుండా ఈ ఏడాది అడ్మిషన్స్ ప్రారంభించడంతో ఈ రోజు స్కూల్ అనుమతులు రద్దు చేసి, స్కూల్ సీజ్ చేశామని, ఈ పాఠశాలలో దాదాపు 200 మంది స్టూడెంట్స్ చదువుకుంటన్నారని ఎంఈఓ తెలిపారు.

## అంగన్వాడీ టీచర్ పదవి విరమణ



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

గత 26 సంవత్సరాలుగా ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్ గా విధులు నిర్వహించిన సరోజినీ శుక్రవారం పదవి విరమణ చేశారు. శుక్రవారం చివ్వెంల మండలం దురాజ్ పల్లి సెక్టార్ కుడకుడ అంగన్వాడి సెంటర్ 1 లో ఆమెను తోటిఅంగన్వాడీ టీచర్లుఘనంగాసన్మానించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన పలువురుప్రముఖులుమాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ఉద్యోగ పదవి విరమణ సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీవాణి,ఏసిడిపిఓలు సాయిగీత,సూపర్వైజర్లు సునీత,శ్రీదేవి,దురాజ్ పల్లి సెక్టర్ అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

రాబోవు బక్రీద్ పండుగను పురస్కరించుకొని చేర్యాల సీఐ శ్రీను, ఎస్ఐ నిరేష్ చేర్యాల మండలంలోని వివిధ గ్రామాల పెద్దలను, బిజెపి బీజేవైఎం మరియు హిందూ వాహిని సభ్యులతో శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా సిపి మేడం ఆదేశానుసారం గోవుల అక్రమ రవాణా మరియు వాటిని వధించకుండా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆవులను కొనుగోలు చేసినప్పుడు రసీదు ఉన్నటువంటి వాటిని మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ముస్లిం సోదరులకు కూడా కొనుగోలు చేసినప్పుడు రసీదును తప్పకుండా తీసుకోవాలని లేనిచో చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని అన్నారు. కొమురవెల్లి ఎస్ఐ పీస్ కమిటీ మీటింగ్లో సభ్యులను మీకు ఎలాంటి సమాచారం వచ్చిన పోలీసులకు తెలియజేయాలని మీరు చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని తెలియజేయడం జరిగింది. శాంతి భద్రతల మధ్య బక్రీద్ పండుగను జరుపుకోవాలని ముస్లిం సోదరులకు సీఐ సూచించారు.

## సిపిఐ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

చేర్యాల, అక్షిత ప్రతినిధి: సిపిఐ పార్టీ బలోపేతం లక్షంగా కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ముస్త్యాల గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో జరిగిన 10వ మహాసభకు చేర్యాల స్వామిదాస్ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ కార్యదర్శిగా మనెపల్లి కిష్టయ్య, సహాయ కార్యదర్శులుగా గూడెపు పెంటయ్య, మేకల రజిత, కోశాధికారిగా చేర్యాల స్వామిదాస్, కార్యవర్గ సభ్యులుగా గూడెపు సంతోష, ఈరి శ్రీనివాస్, కర్రే సత్తయ్య, మేకల యాదయ్య, పండుగ నాగయ్య, కొంగరి ప్రతాప్, చేర్యాల బాలయ్య, చిగురు రాకేష్, చిగురు ఎల్లవ్వ, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగలి యాదగిరి, నంగి కనకయ్య, గూడెపు సుదర్శన్, నంగి సత్తయ్య, కేసిరెడ్డి బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి





## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ మే 30 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో బిఎల్ఆర్ బ్రదర్ ఎన్వీఆర్ యూత్ ఆధ్వర్యంలో నెల రోజుల నుండి నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శుక్రవారం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ క్రీడాకారులకు సమ్మర్ క్యాంప్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్, డ్రెస్ కిట్ అల్పాహారం అందించారు. చిన్నారి క్రీడాకారులతో సరదాగా కాసేపు వాలీబాల్ గేమ్ ను ఆడి శిక్షణ క్రీడాకారులని ప్రోత్సహించారు. ఆయన మాట్లాడుతూ నేటితరం పిల్లలు మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ కు అలవాటు పడి శారీరిక ఆరోగ్యం మీద దృష్టి పెట్టడం లేదన్నారు. సమ్మర్ క్యాంపులను ఉపయోగించుకొని భవిష్యత్ తరాల వారు శారీరక ఫిట్నెస్ సాధించి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. చిన్నారి క్రీడాకారులు చదువుతోపాటు క్రీడలను కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఎన్వీఆర్ ఫౌండేషన్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మైదానాన్ని వారి ఆధ్వర్యంలో ఎంత అభివృద్ధి చేశారో వివరించారు. ఇక ముందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటివి నిర్వహిస్తామన్నారు. గత 15 ఏళ్లుగా ప్రతి సంవత్సరం దసరా సెలవుల్లో వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీనియర్ క్రీడాకారుల మద్దతుతో అత్యంత అట్టహాసంగా భారీ ప్రైజ్ మనీ ఇతర సదుపాయాలతో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ ఇచ్చిన కోచ్లను సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్యులు ఆడోత్ అశోక్ నాయక్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, మాజీ కౌన్సిలర్లు దేశీరెడ్డి శేఖర్ రెడ్డి, రుణాల్ రెడ్డి, వెంకన్న, కొమ్ము శ్రీను, 25వ వార్డు ఇన్చార్జి జానకిరామ్రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగునాయక్, బూడిద సైదులు, మహేందర్ రెడ్డి, ఎంఇఓ బాలాజీ నాయక్, వాకర్స్ అధ్యక్షులు లక్ష్మణ్, శరత్, కోచ్ లు నాగరాజు, అశోక్ చారి, మనోహర్,లక్ష్మణ్, అనిల్ కాంగ్రెస్ పార్టీ, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కిష్టంపేట గ్రామ శివారులో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

శుక్రవారం30/05/2025 న మధ్యాహ్నం 12:00 గంటలకు కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామ శివారులో పాలమాకుల మండలం నంగునూరు కు చెందిన రంగు రాహుల్ తండ్రి మల్లేశం వయస్సు 25 సంవత్సరాలు కులం గౌడ్, గడ్డం అజయ్ తండ్రి రాజయ్య వయసు 23 సంవత్సరాలు కులం గౌడ్ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనం చేసుకుని తిరిగి వారి గ్రామానికి వెళుచుండగా కిష్టంపేట గ్రామ శివారులో వారికి ఎదురుగా వస్తున్న అశోక్ లేలాండ్ నంబర్ %ూ 36 ూ% 0461 గల దానికి వారు అజాగ్రత్తగా నడుపుతూ ఢీ కొట్టుకొనగా వారికి తీవ్ర రక్త గాయాలు కాగా 108 అంబులెన్స్ ద్వారా చేర్యాలకు అక్కడి నుండి ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ రంగు రాహుల్ తండ్రి మల్లేశం అను అతను మృతి చెందాడు. ఈ విషయం గ్రామస్తులు తెలుపగా కొమురవెల్లి ఎస్ఐ రాజు గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## దారి ఇవ్వమని అడిగినందుకు యువకుడిపై దాడి, కేసు నమోదు

### గరిడేపల్లి ఎస్సై నరేష్

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన దుపాటి మోహన్ గురువారం సాయంత్రం హుజూర్ నగర్ పట్టణంలో డిగ్రీ పరీక్షలు రాసి తిరిగి తన మోటార్ సైకల్ పై ఇంటికి వెల్లుచుండగా మార్గమధ్యలో కాల్వపల్లి గ్రామంలోని మామిడి రమేశ్ ఇంటి ముందుకు రాగానే రాయినిగూడెం గ్రామానికి చెందిన సిద్దు, హుజూర్ నగర్ పట్టణానికి చెందిన సంపత్, జీవన్, నరేష్ మరియు మాధవరాయిని గూడెం గ్రామానికి చెందిన కాటబోయిన విష్ణు, నిమ్మల విష్ణు మరికొంత మంది యువకులు డీజే పాటలకు డ్యాన్స్ చేస్తూ, దారి ఇవ్వమని అడిగినందుకు మోహన్ పై రాయి తో దాడిచేసి గాయపర్చినరాని, మోహన్ తల్లి దుపాటి నాగలక్ష్మి పిర్యాధు మేరకు కేసు నమోదు చేయనైనదని గరిడేపల్లి ఎస్సై సి హెచ్ నరేష్ తెలిపారు.

## డీజే వాహనం సీజ్ నిర్వహకుడిపై కేసు నమోదు

కాల్వపల్లి గ్రామనికి చెందిన కలవకుంట్ల గణేశ్ యెక్క వివాహ ఊరేగింపుకు చనగాని నర్సింహా రావు ఎలాంటి అనుమతి లేకుండా డీజే పెటీప్రజా శాంతికి భంగం కలిగిస్తుండగా సూర్యాపేట జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు గరిడేపల్లి మండలం నందు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున డీజే నిర్వాహకుడి పై కేసు నమోదు చేసి డీజే వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని గరిడేపల్లి ఎస్సై సి హెచ్ నరేష్ తెలిపారు.ప్రజలు ఎవరు అనవసరంగా ర్యాలీలలో, సమావేశాలలో, ఇతర ఉత్సవ కార్యక్రమాలకు డీజే ఉపయోగించరాదని ఎవరైనా చట్టాన్ని ఉల్లంగించి డీజే పెట్టినట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఆయన హెచ్చరించారు

## పుట్టిన ఊరుపై మమకారం అభివృద్ధికి సహకారం.

**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:-**

ఉన్న ఊరు కన్నతల్లిని మరవ వద్దని తాను పుట్టిన ఊరుపై మమకారం తో గ్రామ అభివృద్ధిలో సహకారం అందిస్తూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయని కృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాటిపాముల గ్రామంలో పవర్ మేక్ ప్రాజెక్టు లిమిటెడ్ హైదరాబాద్ వారు ఉచితంగా అందించిన కుట్టుమిషన్లను మహిళలకు శుక్రవారం అందజేశారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్ మెక్ ప్రాజెక్టు చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జ కిషోర్ బాబు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కి. సత్యనారాయణ కుట్టుమిషన్లను గ్రామంలోని మహిళలకు అందించాలని మంత్రి చెప్పడం తో గ్రామానికి 700 కుట్టు మిషన్లు అందించారని చెప్పారు. ఈ కుట్టుమిషన్ లను ఇట్టికొకటి చొప్పున అందించామని తెలిపారు. గ్రామంలోని బిక్కేర్ వాగుపైన బ్రిడ్జి నిర్మాణానికి, చెక్ డాం, అన్ని వార్డులకు సిసి రోడ్ల మంత్రి ఉత్త%శీ% కుమార్ రెడ్డి ఈనెల 4న గ్రామానికి వచ్చి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు. ఎమ్మెల్యే మందుల సామేలు, ఎం పి కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో మంత్రి చిన్నాయన గ్రామ ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగిన నలమాద సుదర్శన్ రెడ్డి, సుధీర్ రెడ్డిచూపిన గ్రామ అభివృద్ధి పనులకు మంత్రి నిధులను మంజూరు చేయిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే గ్రామంలోని అన్ని వార్డులకు సిసి రోడ్లు డ్రైనేజీలు మంజూరు కాగా జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి అదనపు గదుల కోసం ఒక్క బడికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేపిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఉన్న ఊరిని అభివృద్ధి చేయడానికి నిరంతరం సహకారం అందించిన మంత్రికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, బోయ పల్లి కృష్ణయ్య, కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు మానవత్వం చాటుకున్న సీతక్క

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:-**

:ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతో మంత్రి సీతక్క ఎప్పుడు ముందు ఉంటుంది. తన మంత్రి అనే విషయం మర్చిపోయి, ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటుంది. పంజాగుట్ట ÷–లఫైఓవర్పై ఓ వాహనదారుడు ఫిట్స్ వచ్చి పడిపోయాడు. ఇదే సమయంలో అటువైపు వెళ్తున్న మంత్రి సీతక్క వెంటనే కాన్వాయ్ను ఆపివేసింది. వాహనం దిగి ఫిట్స్ వచ్చిన వ్యక్తి వద్దకు వెళ్లి చేతిలో తాళం చెవిని పెట్టారు. ఫిట్స్ వచ్చిన వ్యక్తి తేరుకునే వరకు అక్కడే ఉండి పర్యవేక్షించారు. అతడు తేరుకున్న తర్వాత ధైర్యం చెప్పి ఆస్పత్రికి పంపించిన తర్వాత అక్కడి నుంచి తన వాహనంలో వెళ్లిపోయారు. మంత్రి సీతక్క స్పందించిన తీరుపై పలువురు అభినందించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

తెలంగాణ ఉద్యమకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి
శనివారం, 31 మే 2025
పేజీలు : 8

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణి

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన మంగ సైదులు, ఎరెడ్ల జ్యోతి ఇటీవల అనారోగ్యంతో బాధపతూ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. మాడ్గులపల్లి మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి ద్వారా ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి- బిఎల్ఆర్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంగ సైదులు కు రూ.46 వేలు, ఎరెడ్ల జ్యోతి కి రూ.26,వేలుఆర్థిక సహాయం మంజూరు కావడం జరిగింది. శుక్రవారం కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గౌని నిరంజన్ స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోపుచర్ల గ్రామ పంచాయితీ తాజా మాజీ సర్పంచ్ మంగ యాదయ్య, నాయకులు ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, కట్టా శ్రీనివాస్ రెడ్డి, బొప్పని లక్ష్మయ్య, మంగ నాగరాజు, రాచూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.






## ఫర్టిలైజర్ షాపులపై తనిఖీ

వార్త 8లో



## సమాచార హక్కు చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

వార్త 8లో

## గోడ పత్రిక ఆవిష్కరణ..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అండ్ బాబు జగజీవన్ రామ్ భవనం లో గురువారం ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికార ప్రతినిధి సిలివేరి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఢిల్లీ కేంద్రంగా రాష్ట్రపతి ద్రౌపది మురము చేతులమీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని తీసుకొని ఈనెల 31వ తేదీ నా వస్తున్న మందకృష్ణ మాదిగ కి పెద్ద ఎత్తున మాదిగ ఉపకులాలు మరియు అన్ని కుల సంఘాలు అనుబంధ సంఘాలు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు

## పారిశుధ్య పనుల్లో మెరుగైన సేవలు

### మిర్యాలగూడకు 12 మినీ ట్రక్కులు




వార్త 2లో



## మోదుగు ఆశీర్వాదంకు నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల నాయకులు

వార్త 8లో

# ప్రభుత్వ ఆమోదం పొందిన షాపులోనే రైతులు విత్తనాలు కొనాలి

## -నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్



ఖమ్మం /అక్షిత బ్యూరో :

ప్రభుత్వ ఆమోదం పొందిన షాపులోనే రైతులు విత్తనాలు కొనాలని నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ అన్నారు. నేలకొండపల్లి మండల పరిధిలోని రైతులు తమకు కావాల్సిన ఎరువులను విత్తనాలను ప్రభుత్వం ఆమోదం కలిగిన షాపులలో మాత్రమే కొనుగోలు చేయాలని అపరిచితులు గ్రామాల్లోకి వచ్చి తక్కువ రేట్ కి మంచి విత్తనాలు ఎరువులు అంటూ అమ్ముతామని నమ్మించిన మోసపోవద్దు విడిగా ఎవరైనా ఎరువులు విత్తనాలు అమ్మినట్లయితే వారి వద్ద కొనుగోలు చేయరాదని తెలిపారు.అలాంటి వారు ఎవరన్నా అమ్మినట్లయితే పోలీస్ వారికి సమాచారం తెలియజేయగలరు. షాపులో యందు తప్పనిసరిగా ఎరువులు మరియు విత్తనాలకు సంబంధించిన రికార్డ్స్ ను కచ్చితంగా నమోదు చేయాలని షాపుల యజమానులకు సూచించారు. ఎరువుల షాపులో యందు నాసిరకం ఎరువులు గాని విత్తనాలు గాని రైతులకు అమ్మినట్లయితే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ తెలియజేశారు.

# భూసేకరణ పనులను వేగవంతం చేయాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:

దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ కి సంబందించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ కి సంబందించి అలాగే ప్యాకేజి 7 నవాబ్ పేట రిజర్వాయర్, చీటకోడూరు రైట్ మెయిన్ కెనాల్, అశ్వరావుపల్లి రైట్ మెయిన్ కెనాల్ భూసేకరణ పనులను అలాగే నష్ట పరిహారం చెల్లింపులను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. నేషనల్ హైవే 365 %ఎ% కి సంబందించి.. (జనగామ నుండి దుద్దెడా ) భూ సేకరణ, నష్ట పరిహారం చెల్లింపుల ను కూడా వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఆర్డీఓ లు, ఇరిగేషన్, నేషనల్ హైవే ఈ ఈ, డి. ఈ లు తదితరులు పాల్గొన్నారు.





# పారిశుధ్య పనుల్లో మెరుగైన సేవలు

## మిర్యాలగూడకు 12 మినీ ట్రక్కులు




మిర్యాలగూడ, మే 30 అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణంలో పారిశుధ్య పనులు మరింత మెరుగైన పద్ధతిలో సేవలందించేందుకు గాను సుమారు 12 మినీ ట్రక్కులు మిర్యాలగూడ మున్సిపాలిటీకి వచ్చాయి. గత జనవరి 2024 మున్సిపల్ పాలకవర్గం ఆఖరి సమావేశంలో మినీ ట్రక్కుల కొనుగోలుకు తీర్మానించారు. ఆన్ లైన్ టెండర్ల ద్వారా సుమారు కోటిన్నర రూపాయలకు కొనుగోలు చేసినట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం సుమారు 45 వరకు ఉన్నాయి. కొనుగోలుతో చెత్తావార్డుల్లో తిరిగి డంపింగ్ యార్డుకు చేరవేసే పనులు మేరుగు పడనున్నాయి. మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న వంద రోజుల కార్యక్రమం నాడు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించ నున్నారని అధికార వర్గాల ద్వారా తెలిసింది.

# నూజివీడు సీడ్స్ కంపెనీ సుబీజ్ కిసాన్

## - రైతులకు మాన్యువల్ సీడర్ ఉచిత పంపిణీ

నాంపల్లి, అక్షిత న్యూస్:

నాంపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నూజివీడు సీడ్స్ కంపెనీ వారు సుబీజ్ కిసాన్ రైతులకు మాన్యువల్ సీడర్ ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా మండల వ్యవసాయాధికారి శివ పాల్గొని మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ కంపెనీ అందించిన మాన్యువల్ సీడర్ ను సద్వినియోగం చేసుకొని రైతులు అధిక దిగుబడులు సాధించాలన్నారు.అనంతరం నూజివీడు సీడ్స్ కంపెనీ క్రాప్ మేనేజర్ సందీప్ పాటిల్ మాట్లాడుతూ అధిక దిగుబడులు సాధించాలంటే యంత్రాల వినియోగం పై అవగాహన కల్పించుకోవాలి అన్నారు.అలగే అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి ద్వారా ఎన్ఎస్ఎల్ కంపెనీ విత్తనాలు వాడి మంచి దిగుబడి సాధించారు. అలాగే మేము అందించే మాన్యువల్ సీడర్ ను ఉపయోగించి అధిక దిగుబడులు సాధించాలి అన్నారు. ఆర్ ఆర్ ఎం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సుబీజ్ కిసాన్ యాప్ సుబీజ్ సరల్ యాప్ ఉపయోగించుకోవడం వలన వాతావరణ మార్పులు మార్కెట్ పరిస్థితులు నేలలను బట్టి సాగు విధానం తెలుసుకోవచన్నారు. ఈ కార్యక్రమంలో సుబీజ్ కిసాన్ రైతులు ఏఈఓ సాయి కుమార్, డీలర్ సత్తయ్య, టి ఎల్ సైదులు, ఏంవో సతీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం ,, ఎమ్మెల్యే బాలు నాయక్

ప్రతి సెంటు భూమికి సాగు నీరు అందిస్తాం.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా ఎవరు అధైర్య పడొద్దు.

పార్టీకి నమ్ముకున్న కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించడమే నా బాధ్యత.





**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**

దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామ సమీపంలో దొంతినేని సంపతమ్మ ఫంక్షన్ హాల్ లో దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని అయన అన్నారు.దేవరకొండ నియోజకవర్గంలోని రోడ్లు, మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం,వ్యవసాయం మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వం చేపట్టినటువంటి పనులను పథకాలను నియోజకవర్గంలో ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దని అన్నారు. దేవరకొండ మండల అభివృద్ధి, గ్రామ పంచాయతీల అభివృద్ధి ఇప్పటికే హామీ ఇచ్చిన కార్యక్రమాలు దాదాపుగా పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే ఇంకా మిగిలి ఉన్న గ్రామాభివృద్ధి దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీముఖ్యకార్యకర్తలతో కార్యక్రమాలు తన దృష్టికి తీసుకురావాలని,ఆ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్దేలక్ష్యంగా, పార్టీలకు అతీతంగా పని చేసి మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రతి కార్యకర్తలకు ప్రజలకి అందుబాటులో ఉండి,ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని అన్నారు.అనంతరం దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామ మాజీ సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకట్ రెడ్డి తెరాస పార్టీని వీడి,కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్ సిటీ ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాల నుండి ప్రజలకు విముక్తి కల్పించండి..

## సిపిఐ నాయకులు.. రామకృష్ణ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ప్రపంచంలోనే. హైటెక్ సిటీ. ఐటీ హబ్ ప్రాంతం.. ఇక్కడ రోజు ట్రాఫిక్ నరకం. కిలోమీటర్ రెండు కిలోమీటర్లు వెళ్లాలి అంటే



గంటల తరబడి. ప్రయాణించాలి ముఖ్యంగా హైటెక్ సిటీ పరిసర ప్రాంతాలలో. ఐటీ ఉద్యోగులు ఉదయం 8. బయటికి ఉద్యోగ నిర్వహణ నిమిత్తం వెళ్తా ఉంటారు. కానీ ట్రాఫిక్ లో ఇరుక్కొని నరకయాతన అనుభవించి. పెద్ద కుస్తీ. చేసి జాబ్ కి వెళ్ళవలసిన దుస్థితి.. ఈ పరిస్థితులకు అనుగుణంగా రోడ్ల మరమ్మతులు కావచ్చు. లేక యూటర్న్ కావచ్చు. ముందస్తు హైటెక్ ప్రణాళికతో ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. కానీ రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ ను. పట్టించుకోక. సరైన. ప్రణాళిక లేక. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా ఇజ్జత్ నగర్ పరిస్థితి మరి దారుణం హైటెక్ సిటీ కూతపేట దూరంలో ఉన్న ఇజ్జత్ నగర్. ప్రతిరోజు ట్రాఫిక్ కష్టాలతో.




మొదలవుతావుంది దినచర్య. ఇంటి నుండి కాలు తీసి బయట పెట్టాలంటే. బస్తీలోకి విపరీతమైన ట్రాఫిక్ వచ్చేసి. బస్తీలో ఉన్న రోడ్లన్నీ ట్రాఫిక్ మాయమైపోతున్నాయి. కానీ ఇక్కడ పాలకులు ఎవరు పట్టించుకునే పాపాన పోలేదు. శుక్రవారం రోజు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మాదాపూర్ ట్రాఫిక్ సిఐ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని సిపిఐ బృందం కోరడం జరిగింది సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ. శేర్లింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి సిపిఐ నాయకులు రామకృష్ణ. జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రజానాట్యమండలి అధ్యక్షులు కూ న సుధాకర్. డిహెచ్పిఎస్ శేర్లింగంపల్లి కార్యదర్శి ఎస్ కొండలయ్య పాల్గొన్నారు

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన సదస్సు...

యూరియా అధిక వాడడంపై కలిగే దుష్పరిణామాల పై రైతులకు శాస్త్రవేత్తల అవగాహన..


**మేడ్చల్,అక్షిత బ్యూరో :**



దుండిగల్ గండి మైసమ్మ మండలం పరిది బౌరంపేట్ లో ప్రాథమిక వ్యవసాయ శాఖ సహకార సంఘం చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ శ్రీలత ముఖ్య అతిథిగా హాజరై రైతులు తమ పంట పొలాలకు అధిక యూరియా వాడడం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ శ్రీలత మాట్లాడుతూ ముఖ్యంగా భూసార పరీక్షల ఉద్దేశం మట్టి నమూనా, పరీక్షల ఆవశ్యకత తెలిపారు. సేంద్రీయ ఎరువుల వాడకం జీవన ఎరువుల వినియోగ ప్రాముఖ్యత అనే అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం మండల అధికారి ఎస్ యాదగిరి మాట్లాడుతూ వరి యాజమాన్య పద్ధతులు కులం కుశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్. భీమ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, వ్యవసాయ కళాశాల పిహెచ్డి విద్యార్థి జి. కావ్య, ఎంబీఏ విద్యార్థి ఎం అలేఖ్య. ఆదర్శ రైతుల తోపాటు డి. భరత్ రెడ్డి, ఎస్ .రామిరెడ్డి, కె వేణుగోపాల్ రెడ్డి, పి .మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# అంగరంగ వైభవంగా డాక్టర్ పులిపాటి జన్మదిన వేడుకలు









**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలుగు రాష్ట్రాలలో వినూత్న ఆలోచనలు ప్రజల పట్ల మమకారం నిస్వార్థమైన సేవలతో పేరుపొందిన డాక్టర్ పులిపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలు ఈసారి అత్యంత ఘనంగా హృద్యంగా నిర్వహించ బడ్డాయి.ప్రజా హితాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక సామాజిక కార్యక్రమాలకు నేతృత్వం వహిస్తూ నిరంతర ప్రజాసేవలో తలమునకలుగా ఉన్న డాక్టర్ పులిపాటి ప్రసాద్ రాజకీయ వర్గాల్లోనూ సామాజిక కార్యకర్తల్లోనూ అపారమైన అభిమానాన్ని సంపాదించుకున్నారు.మొన్నటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కాలం నుంచి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రభుత్వాల్లో మార్పులు వచ్చినా ఆయన్ను ఆదరించే తత్వం మారలేదు. అందరి మిత్రుడిగా అజాతశత్రువుగా మానవతావాదిగా ఆయన గుర్తింపు పొందారు.ఈ జన్మదిన మహోత్సవానికి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయనతోపాటు ప్రముఖులు కొండబాల కోటేశ్వరరావు చిన్నికృష్ణారావు పసుమర్తి చంద్రరావు నిరంజన్ రెడ్డి కాటం రమేష్ శ్రీనివాసరావు దీపక్ చౌదరి ఎంఇ రావు దోకుపర్తి సుబ్బారావు అడ్వకేట్ శ్రీనివాస రావు ఖదీర్ పద్మజా రెడ్డి మండడపు శ్రీనివాస రావు ఖాసీం షేక్ కొత్త వెంకటేశ్వర రావు కౌన్సిలర్ రామ్మోహన్ వజినేపల్లి శ్రీనివాస రావు కత్తి నెహ్రూ గౌడ్ మేళ్లచెరువు వెంకటేశ్వర్లు పాల్వంచ రామారావు తదితరులు ఈ వేడుకకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు.అతిథులంతా డాక్టర్ పులిపాటి సేవలను కొనియాడుతూ ఆయన ఆరోగ్యం ఆయుష్షు మరింత వృద్ధించాలంటూ కోరుకున్నారు. వేడుక అనంతరం ఆయన అభిమానులతో కలసి కేక్ కట్ చేశారు శుభాకాంక్షల వర్షం కురిసింది.

# ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎనక్లేవ్ కాలనీలోనీ పార్క్ లో ఎశియామ్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఓపెన్ జిమ్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నాగార్జున ఎనక్లేవ్ కాలనీలోనీ పార్కులో ఎశియామ్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఓపెన్ జిమ్ ను ప్రారంభించడం జరిగినది అని, ఇలాంటి సదుపాయాలను ప్రైవేట్ సంస్థలు కాలనీలా అభివృద్ధి కొరకై ముందుకు రావడం మంచి విషయం అని, ప్రజలు ఇలాంటి సదుపాయాలను ఉపయోగించుకోవాలని, ఆరోగ్యం పై శ్రద్ధ వహించి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు,నాగార్జున ఎనక్లేవ్ కాలనీలోనీ పార్కులో ఈ యొక్క సదుపాయాలను కల్పించిన ఎశియామ్ సాఫ్ట్‌వేర్ సంస్థ వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎశియామ్ సాఫ్ట్‌వేర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పద్మనాభయ్య, హనుమ రెడ్డి, కాలనీ వాసులు, రామకృష్ణ వర్మ, రమణ రెడ్డి, అశోక్ రెడ్డి, వెంకటేశ్వరావు,శివ, లక్ష్మీ, గోపాల కృష్ణ,సురపురాజు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



# మియాపూర్ లో విద్యుత్ సరఫరాలో స్వల్ప సమయం అంతరాయం ఏర్పడే ప్రాంతాలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

33/11 కెవి మదీనాగూడ సబ్ స్టేషన్ నిర్వహణ , చెట్ల కత్తిరింపు పనుల కారణంగా శనివారం రోజున మియాపూర్ పరిధిలో నీ ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్ స్వల్ప సమయం అంతరాయం ఏర్పడనుంది.. ప్రభావిత ప్రాంతాలు.. ఉదయం 10:00 నుండి 11:00 వరకు కృషి నగర్, శాంతి నగర్,రాఘవేంద్ర మిత్రా అపార్ట్‌మెంట్స్,రాఘవేంద్ర పాంచజన్య అపార్ట్‌మెంట్స్, జనప్రియ వెస్ట్ సిటీ,కృష్ణ సాయి ఎన్ క్లేవ్, ఎం. ఎ నగర్ లలో ఉంటుందని మియాపూర్ ఎ ఈ ఎస్ శ్రీనివాస రెడ్డి తెలిపారు.

# మత విద్వేషాలు రెచ్చగొడుతున్న చిలుక ప్రవీణ్ పై ఫిర్యాదు



**ఖమ్మం /అక్షిత బ్యూరో**

ఇస్లాం మతం పై మహమ్మద్ ప్రవక్త పై యు అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రవక్తను కించపరిచే విధంగా మాట్లాడిన చిలుక ప్రవీణ్ పై చర్యలు తీసుకోవాలని ఖమ్మం వన్ టౌన్ లో సోషల్ జస్టిస్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ రహిమాన్ ఫిర్యాదు చేశారు. అతని వెంటనే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ రహిమాన్ ముస్లింలు షేక్ అఫ్జల్ డాక్టర్ ఖిజారుల్లా షేక్ రహమాన్ టిప్పు సుల్తాన్ వసీం జావీద్ షేక్ యాకూబ్ షేక్ ఖబీర్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బలరాం నాయక్ ని మర్యాదపూర్వం కలిసి వినతి పత్రం ఇచ్చిన కొరిపల్లి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

దళిత వాడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ మెంబర్ పోరిక బలరాం నాయక్ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి వినతి పత్రం ఇచ్చిన దళిత సంఘాల నాయకులు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటును స్వాగతించాము అలాగే అత్యధిక జనాభా కలిగిన దళిత వాడలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని మీ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేసిన దళిత సంఘాల నేతలు దశాబ్దాల కాలంగా ప్రతి గ్రామంలో ఎన్నో అసమానతలకు గురవుతున్న దళితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మల్లించకుండా దళిత వాడలకు ఖర్చు పెట్టాలని డ్రైనేజీలు వీధిలైట్లు ఎస్సీ కమ్యూనిటీ భవనాలను నిర్మించాలని అలానే మాకు రావలసిన నిధులు బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా ఫారెన్ కంట్రీస్ లో పెద్ద చదువులు చదువుటకు ఇప్పుడు ఏ పూచీ కత్తులేకుండా బ్యాంకర్స్ ఇచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దళిత లక్ష్యం నెరవేరుతుంద ని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి




**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డిఅన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గం బూర వెంకటేశ్వర్లు అధ్యక్షతనజరిగినసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తూ నియంతృత్వం పాలన సాగిస్తూ నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపి పేద ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు. ఆపరేషన్ కగార్ పేరుతో బూటక ఎన్కౌంటర్లు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని వెంటనే మావోయిస్టులతో చర్చలు జరిపిఆపరేషన్నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంఅర్హులైనపేదలందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇందిర ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జూన్ 8న సిపిఐ సూర్యాపేట జిల్లా మహాసభలు సూర్యాపేట జిల్లాకేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు ఎల్లవుల రాములు, ఉస్తెల నారాయణరెడ్డి, ధూళిపాల ధనంజయ నాయుడు, మేకల శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, ఎల్లంల యాదగిరి,పోకలవెంకటేశ్వర్లు, హనుమంతరావు, గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లేశ్వరి, ఎస్కే లత్తు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధం పక్కగా అమలు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ పర్యవేక్షణలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సూచనలతో శుక్రవారం వరంగల్ నగరంలోని 22వ డివిజన్లోని పోచం మైదానం జంక్షన్ నుండి సికెఎం కాలేజ్ వరకు గల కమర్షియల్ ఏరియాలలోని దుకాణాలు వ్యాపార సముదాయాలలో నిషేధిత సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కల్పించడం జరిగింది, అలాగే ఒక రెండు దుకాణా సముదాయాలకు జరిమానాగా 1500 రూపాయలు విధించారు. ఈ సందర్భంగా సానిటరీ సూపర్వైజర్ భాస్కర్ మాట్లాడుతూ వరంగల్ నగర పరిధిలో సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకం నిషేధించబడినందున వ్యాపారస్తులు గాని దుకాణదారులు గాని సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ కవర్లను వినియోగించ రాదని తెలిపారు, పర్యావరణానికి ఎంతో విఘాతం కలిగించే సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడ కాన్ని పూర్తిగా తొలగించాలని తెలిపారు, ఇకనుండి నిత్యం నిషేధిత ప్లాస్టిక్ పై తనిఖీలు జరిగి పెనాల్టీలు విధించబడతాయని కావున దుకాణదారులు, వ్యాపార సముదాయాల యజమానులు మీ వద్దకు వచ్చే ప్రజలకు క్లాత్ బ్యాగ్స్ తెచ్చుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ఎన్ఫోర్స్మెంట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల్లో రుతుక్రమం ఆరోగ్య సమస్యలు వ్యాధులపై అవగాహన







**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా మద్దులపల్లి గ్రామంలో ప్రపంచ మెన్స్ట్రుయేషన్ హెల్త్ డే సందర్భంగా గ్రామంలో మహిళలు మరియు బాలికల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఫీడ్ ఇండియా ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో సంస్థ అధినేత్రి మిస్సెస్ ఇండియా ఎంఎ ఫర్హా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది మహిళలకు శానిటరీ న్యాప్కిన్లు ఉచితంగా పంపిణీ చేశారు. మహిళల్లో మరియు బాలికల్లో రుతుక్రమం సంబంధిత ఆరోగ్య సమస్యలు పరిశుభ్రత మరియు వ్యాధులపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఫర్హా మాట్లాడుతూరుతుక్రమం ఓ సహజ శరీర ప్రక్రియ. %శ్రీ% దీని గురించి సరిగా అవగాహన లేకపోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. మహిళలు పారిశుభ్రత పాటించడం వల్ల అనేక వ్యాధులు నివారించవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ విషయంపై అవగాహన అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు యువత మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని హర్షించగా మెన్స్ట్రుయల్ హెల్త్పై మరింత అవగాహన కల్పించినందుకు ఫీడ్ ఇండియా ఫౌండేషన్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# తీసుకున్న అప్పు తీర్చనందుకు స్నేహితుడి హత్య

**రాజేంద్రనగర్,మే30 (అక్షిత ప్రతినిధి)**

ఇచ్చిన ఇచ్చిన అప్పు తీర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా, తన మొదటి భార్య విడాకులకు కారణమైన ఇద్దరు స్నేహితుల్లో వ్యక్తిని హత్య చేసిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. శుక్రవారం రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపిన ప్రకారం వరంగల్ జిల్లా కు చెందిన సాయి కార్తీక్ పులివెందులకు చెందిన సిద్ధార్థ రెడ్డి లు గత కొన్నేళ్లుగా పరిచయం ఏర్పడి స్నేహితులుగా ఉన్నారు. సిద్ధార్థ రెడ్డి కార్తీక్ రెడ్డికి వ్యాపార నిమిత్తం రూ. 8 లక్షలు అప్పు ఇచ్చాడు. ఒప్పంద ప్రకారం గడువు దాటడం తో డబ్బుల విషయంలో కార్తీక్ రెడ్డిని పదేపదే చెల్లించాలని సిద్ధార్థ రెడ్డి ఒత్తిడి చేయసాగాడు. ఎంతకీ డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ అడిగితే బెదిరింపులకు పాల్పడుతుండడంతో కక్ష కట్టిన సిద్ధార్థ రెడ్డి సాయి కార్తీక్ రెడ్డి ని పథకం ప్రకారం మద్యం ఏర్పాటు చేశాడు. దీంతో సాయి కార్తీక్ తో పాటు మరో స్నేహితుడు నవీన్ కూడా అక్కడికి చేరుకొని మద్యం సేవించాడు. కొంత సమయం తర్వాత మద్యం మత్తులో సాయి కార్తీక్ సిద్ధార్థ రెడ్డికి డబ్బుల విషయంలో వాగ్వాదం జరిగింది. అదును చూసి ఒక్కసారిగా సాయి కార్తీక్ పై గ్యాస్ స్టవ్ తో దాడి చేసి అక్కడే ఉన్న కూరగాయలు తరిగే కత్తితో హతమార్చడం తో అక్కడికక్కడే విగతా జీవిగా మృత్యువాత పడ్డారు.



అంతలోనే అతని స్నేహితుడు నవీన్ పై దాడి చేయడంతో త్రుటిలో తప్పించుకొని ప్రాణాలతో బయటపడ్డాడు. అనంతరం నేరస్థుడు సిద్ధార్థ రెడ్డి తప్పించుకునే ప్రయత్నంలో స్థానికులతో పట్టుబడ్డాడు. వెంటనే అక్కడికి చేరుకున్న రాజేందర్ పోలీసులు నిందితుని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు.

# విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :**

అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో చిగుళ్ల వెంకన్న ఎద్దు విద్యుత్ షాక్ తో శుక్రవారం మృతి చెందింది. రైతు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రోజు వారిగా మేతకు ఎడ్లను మేపుతుండగా సాయంత్రం వర్షం రావడంతో ట్రాన్స్ఫార్మర్స్ దగ్గరగా మేస్తున్న ఎద్దు విద్యుత్ షాక్ తో మృతి చెందిందని వాపోయారు. ట్రాన్స్ఫార్మర్స్ పూర్వం నుండి కిందికి ఉందని విద్యుత్ అధికారులు పైకి లేపలేకపోయారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రమాదకరమైన ట్రాన్స్ఫార్మర్స్ ను గుర్తించాలి కరెంటు స్థంభాలు లేకుండా గుంజలు నాటి ,నేలపైన పరిచిన కరెంటు తీగలను గుర్తించి విద్యుత్ అధికారులు తగుచర్యలు తీసుకోవాలని, రైతు వెంకన్న ఎద్దు సుమారు లక్షా ముప్పై వేలు ఉంటుందని ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# నకిలీ పత్తి విత్తనాల తయారీ కేంద్రంపై పోలీసు వ్యవసాయ శాఖ అధికారుల సంయుక్తంగా దాడులు

-మూడు వేర్వేరు కేసుల్లో 14 లక్షల విలువ చేసే 560 కేజీల నకిలీ విత్తనాలు పట్టివేత

-తొమ్మిది మంది అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

-నకిలీ విత్తనాల కట్టడికి టాస్క్ ఫోర్స్ బృందాలు

-మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కుటీర పరిశ్రమలాగా నకిలీ ప్రత్తి విత్తనములు తయారు చేస్తున్న స్థావరంపై పోలీసులు దాడి మూడు వేర్వేరు కేసుల్లో 14 లక్షల విలువ చేసే 560 కేజీల నకిలీ విత్తనాలు పట్టుకున్నారని తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కేసు విచారణ కొనసాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ముఖ్యంగా రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటించాలని తక్కువ ధరలకు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి మోసపోవద్దని అన్నారు.కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు.నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు.



**కేసు వివరాలు**

ఈ నెల 28న ఉదయం ఏన్కూర్ పోలీస్ మరియు వ్యవసాయ అధికారుల ఉమ్మడి తనిఖీలలో భాగంగా ఏనుకూరు గ్రామానికి చెందిన గాజుల నరసింహారావు వయసు 49 సంవత్సరాలు అనే వ్యక్తి కొద్దిమంది రైతులకు అనుమతిలేని పత్తి విత్తనాలు అమ్ముతున్నాడని సమాచారం మేరకు తనిఖీ నిర్వహించగా అతని వద్ద 450 గ్రాములు బరువు గల అద్వాన్స్ 555 పేర్లతో ఉమ్మడి పత్తి విత్తనాల ప్యాకెట్లు దొరకగా సీజ్ చేయడం జరిగింది. ఎస్సై కల్లూరు డి హరిత కల్లూరు తో ఒక టీం ఏర్పాటు చేసి తదుపరి విచారణ చేయగా ఇట్టి పత్తి విత్తనాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మైలవరం మండలానికి చెందిన చంద్రుగూడెం గ్రామానికి చెందిన శాలివాహన అనే వ్యక్తి వద్ద నుండి కిలో 450 గ్రాముల ప్యాకెట్లను 400 రూపాయలకు కొనుక్కొచ్చి ఇక్కడ 1,200 రూపాయలకు అమ్ముతున్నాడని విచారణలో వెలుగులోనికి వచ్చింది. ఇట్టి విషయం పైన గౌరవ సిపి ఖమ్మం ఆదేశం ప్రకారం శ్రీమతి డి హరిత ఎస్సై కల్లూరు ఆధ్వర్యంలో ఒక టీం ఏర్పాటు చేసి మైలవరం మండలం చంద్రు గూడెం గ్రామానికి చెందిన శాలివాహన సన్నాఫ్ ఎల్లయ్య ఆర్ట్ చంద్రు గూడెం ఇంటి వద్ద ఒక కుటీర పరిశ్రమలాగా నకిలీ పత్తి విత్తనాలు తయారు చేస్తున్నట్టుగా గుర్తించడం జరిగింది. అతను కర్ణాటక నుండి ప్రతి విత్తనాలు మరియు వాటిని ట్యాగ్ చేయడానికి ప్రింటెడ్ అద్వాన్స్ త్రిబుల్ ఫై నెంబర్ గల కవర్లో ఉన్న ప్యాకెట్స్ తో తీసుకొచ్చి తన ఇట్టిపతి విత్తనాలను రైజోబెల్ మిశ్రమాన్ని కలిపి ఆరబెట్టి ఇట్టిపత్తి విత్తనాలను ప్యాకెట్లలో నింపి సీల్ చేసి గాజుల నరసింహారావు మరి కొంతమంది ఏజెంట్లు ద్వారా రైతులకు అధిక దిగుబడి వస్తుందని అలాగే కలుపుమందు వలన ఇబ్బంది ఉండదని నమ్మించి ఒక్కొక్క ప్యాకెట్ 1,200 రూపాయలకు రైతులకు అమ్ముతున్నాడని తెలిసింది. అతని ఇంటి వద్ద నుండి ఒక క్వింటా రైజోబెల్ మిశ్రమం కలిపి పెట్టి ప్యాక్ చేయన్ని పత్తి విత్తనాలు 450 గ్రాములు బరువు కలిగి అరుణోదయ లేబల్ తో ఉన్న (272) పత్తి విత్తన ప్యాకెట్లను అలాగే ప్యాకెట్ సీల్ చేయడానికి వాడే (2) మిషన్లు ఒక వేయింగ్ మిషన్ ప్రత్తి విత్తనములు పక్క చేయుటకు అరుణోదయ లేబల్ తో ఉన్న సుమారు (400) ఖాళీ పాక్కెట్లు మరియు రెండు లీటర్ల రైజోబెన్ మిశ్రమమును సీజ్ చేయడం జరిగింది. మరో కేసులో రేపల్లెవాడ గ్రామ శివారున నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని సమాచారం మేరకు వెనిగండ్ల శ్రీహర్రావు అనే వ్యక్తి యొక్క వ్యవసాయ భూమిలో తనిఖీలు నిర్వహించగా అక్కడ (210) ఒక కేజీ ప్యాకెట్లలో ఉన్న



నకిలీ పత్తి విత్తనాలను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగినది. తదుపరి వెనిగండ్ల శ్రీధర్ రావు ఇచ్చిన సమాచారం మేరకు అతని అనుచరుడైన ఇమ్మనేని కిషోర్ ఏన్కూర్ ఇంటి వద్ద తనిఖీ చేయగా సుమారు 120 కిలోల పత్తి విత్తనాలు లభించినాయి. అలాగే పత్తి విత్తనాలు తయారు చేయడానికి ఉపయోగిస్తున్న రైజోబిన్ కెమికల్ మరియు వేయింగ్ మిషన్ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వెనిగండ్ల శ్రీహర్రావు గత కొంతకాలంగా బాపట్ల జిల్లాలో ఉన్న తన బంధువైన లక్ష్మీనారాయణ ద్వారా కిలో 800/- రూపాయలకి నకిలీ మరియు ఎటువంటి అనుమతి లేని విత్తనాలు తెప్పిస్తూ ఏనుకూరు మండల రైతులకు అధిక దిగుబడి వస్తున్న వంగడాలని నమ్మించి కిలో రూ 2,600/- రూపాయలకు అమ్ముచు లాభాలు గడిస్తున్నాడని విచారణలో తెలిసినది.నిన్న 9 గంటల సమయంలో ఎస్సై ఏన్కూరు కి వచ్చిన సమాచారం మేరకు ఏన్కూరు గ్రామంలో పోలేటి కోటేశ్వరరావు ఇంటి వద్ద తనిఖీ చేయగా అతని వద్ద నకిలీ ప్రతి విత్తనాల ప్యాకెట్ (20) ప్యాకెట్లు లభ్యమైనది. అతనిని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలి జిల్లా నుండి తీసుకొచ్చి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రతి విత్తనాలను అమ్ముతున్నాడని తెలిసింది.

నిందితులు

ఏ -1 వెనిగండ్ల శ్రీహరి రావు,

ఏ 2: ఉమ్మనేని నరేష్ (ఏనుకూరు)ఏ3 అన్నెం లక్ష్మీనారాయణ( భీమవరం)

ఏ4 గూగులోతు గోపి,

ఏ5 వరదబోయిన రమేష్(రేపల్లెవాడ)ఏ6 తాంబళ్ళ నవీన్, ఏ 7: దొంతబోయిన రమేష్ తీసుకున్నారు. ఈ మీడియా సమావేశం లో కల్లూరు ఏసీపీ రఘు సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం ఎస్సై రఫి ఎస్సై హరిత పాల్గొన్నారు.



# అడ్డగూడూరు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డి




**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:**

అడ్డగూడూరు నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా ( ఎస్సై) గా వెంకట్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు అడ్డగూడూర్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) గా విధులు నిర్వహించిన డి నాగరాజ్ హైదరాబాద్ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లారు. అడ్డగూడూరు పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డి మాట్లాడుతూ.. మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. మండలంలో శాంతిభద్రతను కాపాడేందుకు ప్రజలందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వెంకట్ రెడ్డి కి , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, బిఆ రేఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పలు పుర ప్రజాప్రతినిధులు , యువకులు శుభాకాంక్షలు తెలిపారు .

# హలో మాదిగ ఛలో వరంగల్

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**

ఈనెల 31న వరంగల్ కు విచ్చేస్తున్నటువంటి,పద్మశ్రీ' మంద కృష్ణ మాదిగ కి స్వాగతం పలకడానికి దేవరకొండ నియోజకవర్గం నుంచి ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, అనుబంధ సంఘాలు నాయకులు భారీగా తరలి వెళ్లాలని స్టూడెంట్ ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ తెలిపారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూపద్మశ్రీ అవార్డు ను స్వీకరించి మందకృష్ణ మాదిగ ఆయన జన్మస్థలం అయినటువంటి వరంగల్ కు ఈనెల 31న విచ్చేయుచున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ కి వరంగల్ రైల్వే స్టేషన్ లో భారీగా ఘన స్వాగతం అనంతరం వరంగల్ రైల్వే స్టేషన్ నుండి బయలుదేరి హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రం వరకు వేలాది వాహనాలతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అలాగే సాయంత్రం 5 గంటలకు కాళోజీ కళా క్షేత్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో జాతీయ కార్యవర్గ సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సదస్సులో జాతిని ఉద్దేశించి అధినేత మంద కృష్ణ మాదిగ ప్రసంగిస్తారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు, రోహిత్,శివకుమార్, రాజేష్,తదితరులు ఉన్నారు.



# ఫ్లైఓవర్ కోసం బైపాస్ ఎక్కిన గ్రామాల ప్రజలు

## యమధారిగా మారిన కట్టకోమ్ముల గూడెం బైపాస్ రోడ్డు

## ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రోడ్డు దాటుతున్నామని ఆవేదన

## వందలాదిమంది మృతి చెందారని ఆవేదన

## మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి స్పందించి ఫ్లై ఓవర్ నిర్మించాలని విజ్ఞప్తి







**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ కట్టకొమ్ముల గూడెం గ్రామాల మధ్య కోదాడ శివార్లలో బైపాస్ రోడ్డు పై ఫ్లై ఓవర్ నిర్మించాలని బాబు నగర్ రామాపురం నరసింహపురం కట్ట కొమ్ముల గూడెం ఆర్లగూడెం రామచంద్ర నగర్ కొండాపురం ఉత్తం పద్మావతి కాలనీ తదితర గ్రామాల ప్రజలు వందలాదిమంది బైపాస్ రోడ్డుపై శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ నిత్యం ఈ రోడ్డుపై నుండి వందలాది మంది ప్రజలు ఆయా గ్రామాల నుండి కోదాడకు విద్యా వైద్యం ఉపాధి కోసం వచ్చి వెళుతుంటారని రోడ్డు దాటేటప్పుడు వేగం వచ్చే వాహనాలు ఢీకొని వందలాది మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇంటి నుండి బయలుదేరిన వ్యక్తి ఈ రోడ్డు దాటి ఇంటికి వచ్చేవరకు గ్యారెంటీ లేదని కన్నీటి పర్యాంతమయ్యారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు గత ప్రభుత్వంలో కూడా ఫ్లై ఓవర్ నిర్మించాలని అనేకసార్లు ఆందోళన చేసినప్పటికీ పట్టించుకోలేదని వాపోయారు ప్రస్తుతం అధికారంలో ఉన్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి చొరవ చూపి బైపాస్ రోడ్డుపై ఫ్లై ఓవర్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కాగా వందలాది మంది మహిళలు పురుషులు రోడ్డుపై బైఠాయించడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది విషయం తెలుసుకున్న సీఐ శివశంకర్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు బాధితులతో మాట్లాడి ధర్నా విరమింప చేశారు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు పాయలు కోటేశ్వరరావు భారత వికలాంగుల రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ వివిధ పార్టీల నాయకులు మాజీ సర్పంచ్ నిగడాల వీరయ్య తిపిరి శెట్టి సత్యమయ్య చారి సందీప్ అయి నాల ఉపేందర్ నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు బొబ్బయ్య తిప్పిరి శెట్టి వీరయ్య రాయబారపు రాజేష్ పది గ్రామాల ప్రజలు పాల్గొన్నారు..

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అడ్డగూడూరు ఎస్సైని కలిసిన .. ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు బోయపల్లి కంట్లం




**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి :**

అడ్డగూడూరు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన అడ్డగూడూరు( జెసిబి%ప% అండ్ ట్రాక్టర్) యూనియన్ అధ్యక్షుడు బోయపల్లి కంట్లం, అనంతరం ఇప్పటివరకు అడ్డగూడూరులో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎస్సై డి నాగరాజు ను శాలువాతో సన్మానించి , వీడ్కోలు పలికారు.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని వ్యక్తి ఆత్మహత్య

## చింతపట్లలో గ్రామస్తులు ధర్నా, ఉద్రిక్తత

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చింతపట్ల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దొడ్డి అశోక్ (47) ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకోగా తొలి విడతలోని ఇల్లు మంజూరు అయ్యింది. అయితే అతనికి ఇల్లు కట్టుకోవడానికి ఇంటి జాగ లేదు. అతని బంధువులను ఇల్లు జాగా ఇవ్వాలని కోరిన ఇవ్వలేదు. నిబంధనల ప్రకారం అతని పేరును లిస్టు నుండి తొలగించడం జరిగింది. స్థానిక నాయకులే తన పేరు తీసి వేయించారని తీవ్ర మనస్థాపానికి గురై ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో గ్రామస్తులు మృతదేహాన్ని గ్రామపంచాయతీ ముందు ఉంచి ధర్నా చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న సెయ్ నందీశ్వర్ రెడ్డి తన సిబ్బందితో కటాస్తదానికి చేరుకొని న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అయినా మృతుని బంధువులు ఆందోళన కొనసాగించారు.



# అడ్డగూడూరు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డి

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:**

అడ్డగూడూరు నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా ( ఎస్సై) గా వెంకట్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు అడ్డగూడూర్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) గా విధులు నిర్వహించిన డి నాగరాజ్ హైదరాబాద్ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లారు. అడ్డగూడూరు పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డి మాట్లాడుతూ.. మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. మండలంలో శాంతిభద్రతను కాపాడేందుకు ప్రజలందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు.



# తెలంగాణ ఉద్యమకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## -ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య

ఖమ్మం /అక్షిత బ్యూరో :

తెలంగాణ ఉద్యమకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ లో పాలన అధికారి అరుణ కుమారి కి తెలం గాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య అద్వీరంలో ఉద్యమకారులు మెమో రాండం అందించారు.ఈ సందర్భంగా బత్తుల సోమయ్య మా ట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ యస్ పాలన లో ఉద్యమకారుల ఆశలను అడియాశలు చేసిందని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఋణం తీర్చుకోవాలని ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బత్తుల సోమయ్య అన్నారు. ఉద్యమకారుల సమస్యలను మొ మోరాండం రూపంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికా రులకు అందజేశారు.కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమకా రులకు అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు నేరవేర్చుతా రని కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారం అప్పగించామన్నారు. ఆనాటి నుండి హామీలు అమలు చేస్తారని కొండత ఆశతో ఎదురుచూస్తున్నామని కేసిఆర్ కుటుంబం ఉపయోగం లేని ప్రాజెక్టుల పేరుతో కమీషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఉద్యమకారులను విస్మరించారన్నారు.మీరూ ఆ బాటలోనే నడవద్దని తక్షణమే ఉద్యమకారులకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు రాష్ట్ర నాయకులు కొయ్య వెంకటనారాయణ పాలకుర్తి కృష్ణ ఫక్రుద్దీన్ జిల్లా అధ్యక్షులు అంబల రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి అంగిడి బిక్షం జిల్లా నాయకులు అయితే గాని జనార్ధన్ తేలూరి వెంకటేశ్వర్లు తునుగుపాటి చారి అఫ్జల్ జూని అశోక్ సింగ్ ఉల్లోజు వెంకన్న ఉల్లంగి పద్మ కుక్క సత్యం బొల్లి కొండ పాపయ్య రాజేష్ నాయక్ బోయినపల్లి రామాంజనేయులు కుర్రి ముత్తయ్య వడ్డెబోయిన వెంకటేశ్వర్లు ఎల్లు రామస్వామి జంపని అంజయ్య కాలింగ్ గురవయ్య కల్వకుంట్ల లత తుడుం వీరబాబు కూరపాటి కృష్ణమూర్తి తాప్సీ లింగయ్య గార్ల శేఖర్ గజ్జల ఎల్లయ్య బండి వెంకన్న చెరుకూరి శ్రీలక్ష్మి పెద్దపాక విజయ్ పుల్లూరి చంద్రకళ జొన్నాడ సింధు బత్తుల సుమతి గుడ్ల సావిత్రి సీతారత్నం అరుణ తదితరులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులపై తనిఖీ

## - ఏ డి ఏ బాబు నాయక్



దుబ్బాక అక్షిత ప్రతినిధి.

రాయపోల్ మండల కేంద్రంలో ని ఆగ్రో రైతు సేవ కేంద్రం 2, శ్రీ యాదాద్రి ట్రేడర్స్ షాపులను శుక్రవారం ఏ డి ఏ బాబు నాయక్ మరియు రాయపోల్ ఏఎస్ఐ రాజు షాపులను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. అనంతరం ఫర్టిలైజర్ యజమాలతో రైతు వేదికల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతుకు డీలర్ కచ్చితంగా బిల్లు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా స్టాక్, వివరాలు ధరల పట్టికను ప్రతి డీలర్ షాప్ నందు ఉంచాలని పేర్కొన్నారు. రిజిస్టర్, బిల్ బుక్ ప్రతిరోజు వారిగా రాయాలని సూచించారు. విత్తనాలను మరియు పురుగుల మందులను ఎమ్మార్పీ రేటుకి మించి అమ్మిన, కాలం గడిచిన విత్తనాలను అమ్మితే చట్టపరమైన చర్యలు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు లైసెన్స్ ఉన్న డీలర్ దగ్గర విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. లైసెన్స్ లేని వ్యక్తుల నుండి విత్తనాలు కొనుగోలు చేయకూడదని సూచించారు. విత్తనాలు మరియు పురుగుల మందులు కొనుగోలు చేసిన రసీదును రైతు పంట పండే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్ విత్తనాలు డీలర్స్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

## - వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గ సమావేశం

## - హాజరైన ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి

ప్రతి ఒక్క పౌరుడు సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగి ఉండాలని ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ అన్నారు. శుక్రవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశాని ముఖ్య అతిథిగా ఆయన హాజరై, మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి అంతమొందించి, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకంగా అమలు జరగాలని ఇలాంటి చట్టాలు అమలు చేయబడ్డాయని అన్నారు. ప్రతి పౌరుడు చట్టం పై అవగాహన పెంచుకుని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు రవి కుమార్ కి, కమిటీ సభ్యులకి నియమాల పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ కి జిల్లా కమిటీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు బాజ శేఖర్, అడాకుల మండల ప్రధాన కార్యదర్శి మామిళ్ళ శ్రీనివాస్, పెబ్బర్ మండల అధ్యక్షులు శివరాజ్, మధనపురం మండల అధ్యక్షులు కావలి అశోక్ కుమార్, శ్రీరంగపురం మండల అధ్యక్షులు మేకల అశోక్, పెద్దమందడి మండల అధ్యక్షులు నక్క కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మోదుగు ఆశీర్వాదంకు నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల నాయకులు

## -హాజరైన ఉద్యమ నాయకులు కేవి కృష్ణారావు నాసరయ్య

ఖమ్మం /అక్షిత బ్యూరో :

తెలంగాణ తొలి ఉద్యమకారుడు ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన నారపోగు ఆశీర్వాదం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవి కృష్ణారావు ఉమ్మడి ఖమ్మం జిల్లాల చైర్మన్ పసుపులేటి నాసరయ్య హాజరై ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలు గురించి వారు కొనియాడారు.కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు.నివాళులర్పించిన వారిలో ఉద్యమకారుల వైరా నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ మాదినేని సత్యనారాయణ వైరా టౌన్ వైస్ ప్రెసిడెంట్ పోశం శ్యామ్ కుమార్ శ్రావణ్ తల్లాడ మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు రావుల గోపి గౌడ్ ఉద్యమకారులు రవి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

## - వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గ సమావేశం

## - హాజరైన ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి

ప్రతి ఒక్క పౌరుడు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ అన్నారు. శుక్రవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశాని ముఖ్య అతిథిగా ఆయన హాజరై, మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి అంతమొందించి, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకంగా అమలు జరగాలని ఇలాంటి చట్టాలు అమలు చేయబడ్డాయని అన్నారు. ప్రతి పౌరుడు చట్టం పై అవగాహన పెంచుకుని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు రవి కుమార్ కి, కమిటీ సభ్యులకి నియమాల పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ కి జిల్లా కమిటీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు బాజ శేఖర్, అడాకుల మండల ప్రధాన కార్యదర్శి మామిళ్ళ శ్రీనివాస్, పెబ్బర్ మండల అధ్యక్షులు శివరాజ్, మధనపురం మండల అధ్యక్షులు కావలి అశోక్ కుమార్, శ్రీరంగపురం మండల అధ్యక్షులు మేకల అశోక్, పెద్దమందడి మండల అధ్యక్షులు నక్క కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

